




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 26 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 294 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పద్మ అవార్డుల విషయంలో కేంద్రం వివక్ష


సీఎం రేవంత్ అసంతృప్తి



# నేడే నాలుగు పథకాలు ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది.

ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం



మిగతా 2లో..

## అనర్హులకు పథకాలు అందితే..
# అధికారులపై చర్యలు

- కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా
- ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాలు
- భట్టితో కలసి మంత్రులతో సిఎం సమీక్ష
- మండలంలోని ఒక్కో గ్రామంలో పథకాలు ప్రారంభం
- మార్చి చివరి తేది వరకు కొనసాగింపు
- అనర్హులకు పథకాలు అందితే అధికారులపై చర్యలు
- తేల్చి చెప్పిన రేవంత్ రెడ్డి



## పోచారం పరిధిలో హైడ్రా
# కూల్చివేతలు..

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నారపల్లి దివ్యానగర్‌లో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడి లే అవుట్స్‌లో నివసిస్తున్న ప్రజల ఫిర్యాదు మేరకు.. శనివారం ఈ చర్యలు తీసుకుంది. పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 200 ఎకరాల్లో లే అవుట్లను నల్ల మల్లా రెడ్డి (ఎన్ఎంఆర్) అభివృద్ధి చేసింది. ఇందులో మొత్తం 2200 వరకూ ప్లాట్లు ఉన్నాయి. ఇక్కడ వెయ్యి మందికి పైగా సింగరేణి ఉద్యోగులు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్ఎంఆర్ 'భద్రత' పేరుతో అభివృద్ధి చేసిన లే అవుట్ల చుట్టూ ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించింది. డెవలప్‌మెంట్ ఫండ్ పేరుతో రూ.10.5 కోట్లు ప్లాట్ల యజమానుల



మిగతా 2లో..

## ఫార్ములా ఈ రేస్ కేసులో
# కీలక పరిణామం..

## మరొకరికి ఏసీబీ నోటీస్ జారీ!

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)** ఏసీబీ దర్యాప్తు చేస్తున్న ఫార్ములా ఈ-రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏసీబీ డిసెంబర్ 19న ఫార్ములా ఈ రేస్ కు సంబంధించిన కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిని నిందితులుగా చేర్చింది. ఏ1 గా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, ఏ2 గా ఐఏఎస్ అరవింద్ కుమార్, ఏ3 గా హెచ్ఎండీఏ అధికారి బిఎల్ ఎన్ రెడ్డి లను నిందితులుగా చేర్చింది. కానీ ఈ కేసులో నిధులు వెళ్లిన ఎఫ్ఈవో సంస్థను నిందితుల జాబితాలో చేర్చలేదని గతంలో అనేకసార్లు



మిగతా 2లో..

# ఆయన బతికే ఉన్నారు..

## మావోయిస్టుల సంచలన లేఖ



2లో..

# హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ విస్తరణ.




**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)** స్విట్జర్లాండ్‌లోని అతిపెద్ద బ్యాంకింగ్ దిగ్గజం హైదరాబాద్‌లోని తన గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ విస్తరించేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో అదనంగా 1,800 మంది ఉద్యోగులను నియమించుకోనున్నారు. శుక్రవారం జ్యూరిచ్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో జరిగిన సమావేశంలో గ్రూప్ రియల్ ఎస్టేట్ అండ్ సప్లై చైన్, యూబీఎస్ ఇండియా చైర్మన్ హెరాల్డ్ ఎగ్గర్ కాన్ఫెడరేషన్ సూయిస్, కాన్ఫెడరేషన్ నిర్వహించిన ఇన్వెస్ట్‌మెంట్ ఈవెంట్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ విస్తరణ ప్రధానంగా హైదరాబాద్‌లో ఫైనాన్స్, కార్యకలాపాలను బలోపేతం చేస్తుంది.మంత్రి శ్రీధర్ బాబు భారతదేశంలోనే అగ్రగామి జిసిసి హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతున్నందుకు గర్వపడుతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ ఐటి ఎగుమతులు 30 బిలియన్ డాలర్లను

## గ్యాలంటరీ అవార్డులు ప్రకటించిన కేంద్ర హోం శాఖ




## పలువురికి పద్మశ్రీ అవార్డులు



# మహిళలకు సర్కార్ శుభవార్త..

**హైదరాబాద్, జనవరి 25 (అక్షరం న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు. ఇటీవల ట్రాన్స్‌జెండర్స్‌కు పోలీసు శాఖలో ట్రాఫిక్ అసిస్టెంట్స్



# ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం..

బీఆర్ఎస్ న్యాయవాదులు కోర్టులో వాదించారు. వారితో పాటు మాజీ మంత్రి కేటీఆర్ సైతం అనేక సందర్భాల్లో ప్రెస్ మీట్ నిర్వహించిన తరుణంలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఎఫ్ఈవోకు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారింది. అయితే ఎఫ్ఈవో ను నిందితుల జాబితాలో చేరుస్తారా లేదా సాక్షిగా పరిగణిస్తారా అనే విషయం ఆసక్తిగా మారింది. నిబంధనల ప్రకారం రేస్ నిర్వహించేందుకు చెల్లించాల్సిన డబ్బులను అగ్రిమెంట్‌కు విరుద్ధంగా హెచ్ఎండీఏ చెల్లించిన విషయం తెలిసిందే. అయితే అగ్రిమెంట్ లేకపోయినా చెల్లింపులు ఎవరు చేసిన నిధులు చేరింది మాత్రం ఎఫ్ఈవో సంస్థకే. దీంతో ఈ సంస్థను సాక్షిగా పరిగణిస్తారా లేదా నిందితుల జాబితాలో చేరుస్తారా అన్నదీ ఆసక్తికరంగా మారింది.

మరోవైపు ఈ కేసులో మరికొంతమంది సాక్షులను ఏసీబీ విచారిస్తోంది. హెచ్ఎండీఏ లోని పలువురు అధికారుల నుండి ఏసీబీ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. వీరితో పాటు గతంలో ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ కోసం అప్పటి ప్రభుత్వం రెండు కమిటీలను సైతం నియమించింది. ఎగ్జిక్యూటివ్ కమిటీతో పాటు మేనేజింగ్ కమిటీని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమిస్తూ జీవోను సైతం జారీ చేసింది. ఆ కమిటీలో ఉన్న సభ్యుల స్టేట్‌మెంట్లను ఇప్పటికే ఏసీబీ రికార్డు చేసింది. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా త్వరలోనే కేటీఆర్ తోపాటు అరవింద్ కుమార్ కు మరో దఫా నోటీసు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది.

## పోచారం పరిధిలో హైడ్రా

# కూల్చివేతలు..

నుంచి వసూలు చేసి ఈ గోడ నిర్మించారని.. %చీవీ=% అనుచరులు రహదారులను మూసేసి లే అవుట్లలోని ప్రజలను బయటకు వెళ్లకుండా నిర్భంధం చేస్తున్నట్లు స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

పదుల ఎకరాల ప్రభుత్వ భూమిని లాక్కొని ఎన్ఎంఆర్ కాంపౌండ్ వాల్ నిర్మించారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగింది. రహదారికి అడ్డుగా నిర్మించిన ప్రహారీ గోడను

శనివారం ఉదయం బుల్డోజర్లతో కూల్చివేసింది. చట్టపరమైన నిబంధనలను అనుసరించి వేలాది మంది ప్రజలు స్వేచ్ఛగా, అడ్డంకులు లేకుండా సంచరించేందుకు 12 హెవీ డోజర్ల ద్వారా 4 కిలోమీటర్ల కాంపౌండ్ వాల్‌ను కూల్చివేసింది. ఇతర కాలనీలకు వెళ్లకుండా దివ్యా నగర్ లే అవుట్ చుట్టూ కట్టిన కాంపౌండ్ వాల్?ను హైడ్రా కూల్చివేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దివ్యానగర్ లేఅవుట్లలో నివసిస్తున్న వారిని బయటికి వెళ్లకుండా రహదారులను మూసివేయడం, స్వేచ్ఛగా ప్లాట్లు అమ్ముకునేందుకు లేకుండా %చీవీ=% యాజమాన్యం వేధిస్తున్నట్లు ఇక్కడి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి %చీవీ=% రియల్ ఎస్టేట్ మాఫియాను నిర్వహిస్తోందన్న స్థానికుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో హైడ్రా విచారణ చేపట్టింది. స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు హైడ్రా సమావేశంలో %చీవీ=% ఆక్రమణల గురించి ధృవీకరించడంతో.. ఈ రోజు రోడ్డుగా అడ్డుగా కట్టిన ఎత్తైన ప్రహారీ గోడను కూలగొట్టింది. దర్యాప్తు పూర్తయిన తర్వాత నిజానిజాల ఆధారంగా సంబంధిత యాజమాన్యంపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చింది.

# నేడే నాలుగు పథకాలు ప్రారంభం

ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు.

కొత్త రేషన్ కార్డులు

తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. జనవరి 26న కొత్త రేషన్ కార్డులను అర్హులకు జారీ చేయనుంది సర్కార్. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్.

రైతు భరోసా

ఈనెల 26 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కింద ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది. ఇందుకోసం ఈనెల 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు.. సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు. ఈనెల 26న అంటే రేపు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా జనవరి 26 నుంచి మొదలు కానుంది.

ఇందిరమ్మ ఇళ్ల పథకం..

గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.72 లక్షల దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు 7.80 లక్షల దరఖాస్తుల ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన దరఖాస్తుల పరిశీలనకు మరో వారం రోజు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం పలు విడతల్లో రూ.5 లక్షలు ఇవ్వనుంది తెలంగాణ సర్కార్.

## నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు ..

వరంగల్ జిల్లా/ వరంగల్ టౌన్ / జనవరి 25/ అక్షరం న్యూస్ –

ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్ట్ చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో, తొమ్మిది సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1) మణికాల కృష్ణ,57 సంవత్సరాలు, గ్రామం మోరంపల్లి బంజర గ్రామం, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 2) ఎర్రగొల్ల శ్రీనివాస్ 36 సంవత్సరాలు, కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా 3) బిజిని వేముల వెంకటయ్య,57 సంవత్సరాలు, కుర్వపేట, వేల్పనూరు గ్రామం, కర్నూలు జిల్లా,4) దరామ్సోత్ శ్రీను,45 సంవత్సరాలు, నక్రిపేట తండా బుర్గాంపాడ్ మండల్, భద్రాద్రి కొరాగుడెం జిల్లా, 5) తేజావత్ శివ, 34 సంవత్సరాలు, నక్రిపేట తండ బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, 6) గుగ్లోత్ వీరన్న, 26 సంవత్సరాలు, ముకమామిడి గ్రామం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముల్కలపల్లి మండలం 7) ఉడుతా మల్లేష్, 26 సంవత్సరాలు, కేశవాపూర్ గ్రామం, ఎల్కతుర్తి మండలం, హనుమకొండ జిల్లా. 8) ఎర్రగొల్ల అజయ్, 25 సంవత్సరాలు, పెద్దపాపయ్యపల్లి గ్రామం, హుజూరాబాద్ మండలం ఇప్పుడు ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామం, హనుమకొండ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడు. ఈ వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే ఆదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు. ఈ ప్లాన్‌లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచమయిన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవుతున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి అ డ్రమ్ములోని డబ్బు రెండిరతలు ఇస్తానని, అలాగే ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండవ నిందితుడ్కెన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్‌తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్‌ను అమలు చేసాడు. ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు, నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము



నుండి అసలు ఐదు వందల రూపాయాల నొట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది. కాని తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడ్కెన శ్రీనివాస్ ప్రధాన నిందితుడుకి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినాడు. నిందితుల ఇద్దరు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో నిన్నటి రోజున కేయూసి అవుటర్ రింగ్‌రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే వున్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదు అయ్యాయి.

నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హెూంగార్డ్ రాజేందర్‌లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**వరంగల్ జిల్లా /వరంగల్ టౌన్ / జనవరి 25 /అక్షరం న్యూస్ –**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్(టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం త్వరలో చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను శనివారం వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి అభినందనలు తెలియజేశారు. మరియు ఇట్టి 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, స్టేట్ జాయింట్ సెక్రటరీ రావుల నరేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ ప్రధాని కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, కార్యవర్గ సభ్యులు నీరుటి శ్రీహరి, నాగపూరి అవినాష్, అడుప అశోక్, కొడగానీ మోహన్ రావు, కమలాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు అందుకున్న ఏసీపీ జితేందర్ రెడ్డి .

వరంగల్ జిల్లా/ వరంగల్ టౌన్ / జనవరి 25/ అక్షరం న్యూస్ –

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించినందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి ని జాతీయ ఎన్నికల సంఘం ఉత్తమ ఎలక్టరల్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ ఎలక్టోరల్ అవార్డు ను ఏసీపీ అందుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర పోలీస్ డిజిపి జితేందర్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసీపీ కి అభిందనలు తెలిపారు.



# ఆయన బతికే ఉన్నారు..

వరంగల్ : పూజార్ కంకేర్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతిచెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల చేశారు.

పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మరణించారని వెల్లడించింది. వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని తెలిపింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ పేర్కొంది. జనవరి 16,17వ తేదీల్లో 8వేల మంది భద్రతా బలగాలతో 4 గ్రామాలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని చెప్పింది. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది. అయితే ఇటీవల దామోదర్ తన సహచరులకు ఫోన్ చేసి క్షేమంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసి

## అనర్హులకు పథకాలు అందితే.. అధికారులపై చర్యలు

హైదరాబాద్ %-% రాష్ట్రంలో రేపటి నుంచి నాలుగు కొత్త పథకాలు అమల్లోకి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా , ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఎంపిక చేసిన లబ్దిదారులకు అందజేసే ప్రక్రియను ప్రారంబిస్తునట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేడెట్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ నాలుగు పథకాలు అమలుపై నేడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. ఈ సమీక్షలో ప్రభుత్వం ప్రారంభించబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా పథకాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లోని మండలాల పరిధిలో ఒక్కో గ్రామాన్ని నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఫిబ్రవరి తొలి వారం నుంచి మార్చి 31లోగా పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఏమాత్రం అన్యాయం జరగొద్దని సూచించారు., అనర్హులైన వారికి లబ్ధి చేకూర్చితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధిందిన లబ్ధిదారుల జాబితాను ఇప్పటికే ప్రభుత్వం సిద్ధం చేసింది. అయితే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ దరఖాస్తుల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనేదానిపై కూడా చర్చించారు.. ముందుగా ఒక గ్రామంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి అందజేయాలని అధికారులకు సూచించారు.. ఈ ప్రక్రియను మార్చి 31 వ తేది వరకు కొనసాగించాలని అధికార యంత్రాంగాన్ని రేవంత్ ఆదేశించారు.ందే. అయితే దామోదర్ క్షేమంగా ఉన్నారని మొదటగా ఏబీఎన్ చెప్పిన విషయం తెలిసిందే.


## హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ విస్తరణ.

అధిగమించాయని, నగరంలో జిసిసిల వృద్ధి కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నడిపించడం కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి) కోసం హైదరాబాద్‌ను దేశంలోనే అగ్రగామి కేంద్రంగా ఎదుగుతున్నందున, పెట్టుబడి-స్నేహపూర్వక, సాంకేతికతతో నడిచే, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రాష్ట్రంగా భావిస్తున్నమని అన్నారు. తెలంగాణ ఐటి ఎగుమతులు %వి%30 బిలియన్లను అధిగమించాయని, హైదరాబాద్‌లో జిసిసిల వృద్ధిని చూస్తూనే ఉన్నామన్నారు. ఉపాధికి కొత్త మార్గాలను సృష్టించడం, మా డిజిటల్ ఆర్థిక వ్యవస్థను నడిపించడం లక్ష్యమన్నారు. అయితే యూబీఎస్ కార్యకలాపాల విస్తరణ మా మౌలిక సదుపాయాలు, ప్రతిభపై ప్రపంచ వ్యాపారాలు ఉంచుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. స్విట్జర్లాండ్, ఇతర %జుఖీూ% దేశాల నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి ఇన్వెస్ట్ తెలంగాణ సెల్‌తో ప్రత్యేక %ఐజూూ% డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా హెరాల్డ్ ఎగ్గర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో దాని ఉనికిని రెట్టింపు చేయాలనే %ఖదీూ% నిర్ణయమని, ప్రాంతంలో అసాధారణమైన ప్రతిభ, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కలిగి ఉందన్నారు. తెలంగాణలో మా ఉనికిని మరింతగా పెంచుకోవడానికి మంచి అవకాశమని, అందుకు సంతోషిస్తున్నామని అన్నారు. ఇక్కడి ప్రాంతం వృద్ధికి ఈ బలాలను ఉపయోగించుకుని ముందుకు సాగుతామన్నారు.

# గ్యాలంటరీ అవార్డులు ప్రకటించిన కేంద్ర హెూం శాఖ

ఢిల్లీ: జనవరి 26న భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్యాలంటరీ మెడల్స్‌ను కేంద్ర హెూం శాఖ ప్రకటించింది. పోలీసు, ఫైర్, హెూంగార్డ్స్, సివిల్ డిఫెన్స్, కరక్షనల్ సర్వీసులకు గ్యాలంటరీ అవార్డులను అందజేస్తున్నట్లు ప్రకటన చేసింది. మొత్తం 942 మందికి ఎంపిక చేసినట్లు తెలిపింది. 95 మందికి గ్యాలంటరీ మెడల్స్, 101 మందికి రాష్ట్రపతి సేవా పథకం, 746 మందికి ఉత్తమ సేవా పథకం, గ్యాలంటరీ మెడల్స్ పొందిన 95 మందిలో 28 మంది మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలవారు కాగా... మరో 28 మంది జమ్మూకశ్మీర్‌లో పనిచేసినవారు ఉన్నారు. తెలంగాణ నుంచి ఇద్దరు అధికారులకు పోలీస్ మెడల్స్, మరో 12 మందికి ఉత్తమ సేవా పథకాలు కేంద్ర హెూం శాఖ అందజేయనుంది. కమిషనర్ విక్రంసింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్‌రాజ్‌కు గ్యాలంటరీ మెడల్స్ సాధించిన వారిలో ఉన్నారు. సీబీఐ జాయింట్ డైరెక్టర్ దాట్ల శ్రీనివాసవర్మకు పోలీసు మెడల్స్ ప్రకటించింది. తెలంగాణ నుంచి ఉత్తమ పోలీసు సేవా పథకం పొందిన వారిలో ఐజీ కార్తికేయ, ఎస్పీ అన్నల ముత్యంరెడ్డి, డిప్యూటీ కమిషనర్ కమాల్ల రాంకుమార్, డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ ఫజ్లుర్ రహమాన్, డీఎస్పీ కోటపాటి వెంకట రమణ, డీఎస్పీ అన్ను వేణుగోపాల్, ఏఎస్ఐ రణ్‌వీర్ సింగ్ ఠాకూర్, ఏఎస్ఐ పీటర్ జోసెఫ్ బహదూర్, ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ విదత్యా పాథ్యా నాయక్, హెడ్ కానిస్టేబుల్ ఎండీ అయూబ్ ఖాన్ ఉన్నారు.


## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొండా సురేఖ,



**వరంగల్ జిల్లా / వరంగల్ టౌన్ / జనవరి 25 / అక్షరం న్యూస్ : –**

జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గార్లు ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిసరాలను, వంటశాలను ధాన్యం నిలువలు పప్పు దినుసులు కూరగాయలు నిల్వ చేసే క్రమాన్ని పరిశీలించి వాటిని వాడుతున్న తీరును పరిశీలించడమైనది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పప్పు దినుసుల్లో నమూనా శాంపిల్ తీసి పరిశీలించారు. అందులో నుండి చింతపండు పప్పు దినుసులు రవ్వ మరియు బియ్యం శాంపిల్స్ తీసుకుని క్వాలిటీ వెరిఫికేషన్ చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది.

## పోరు బిడ్డ కాసానికి ఘన నివాళి



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /జనవరి 25/అక్షరం న్యూస్ : – ఎర్రజెండా పోరాట యోధుడు సుదీర్ఘకాలం పేదల పక్షాన పోరాటం చేసిన కాసాని అయిలయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో కాసాని అయిలయ్య మృతదేహానికి నివాలర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాసాని మృతి పేద, పీడిత, కార్మిక, కర్షక ప్రజలకు తీవ్ర నష్టమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాసాని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలిపారు. ఆయన లాంటి నిజాయితీ గల నాయకులు అరుదుగా ఉంటారని,చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసిన పోరాట యోధుడని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. అదేవిధంగా సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ కూడా అయిలయ్య మృతి కి నివాళులర్పించారు.

# 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 250 మీటర్ల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన

## నేటి మన గణతంత్ర సంబరం ఎందరో సమరయోధుల త్యాగ ఫలం.. ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 25 /అక్షరం న్యూస్ :**
76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ , మరియు శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కొర్రాజుల గుట్ట) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ జెండా యొక్క విశిష్టతను, దేశభక్తిని చాటుతూ 250 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో మహనీయుల త్యాగాలను స్మరిస్తూ భారత్ మాతాకీ జై , జై జవాన్ జై కిసాన్, దేశం దేశం వీరుల దేశం భారతదేశం అని నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుతూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్ మాట్లాడుతూ. విద్యార్థులందరూ కూడా ఈ దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ నెహ్రూ పటేల్ నేతాజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని అన్నారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారందరి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి , హై స్కూల్ హెచ్ఎం పి రామకృష్ణ లు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులలో ప్రజల్లో మన దేశభక్తిని చాటాలని మహనీయుల త్యాగాన్ని తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం జాతీయ జెండాతో పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల ఆదర్శ స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కి, ట్రాఫిక్ సిబ్బందికి మరియు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం పులిపాటి రామకృష్ణ ఉపాధ్యాయులు ధనకొండ. శ్రీనివాసరావు ,పిఈటీ రమణ ట్రస్టు నిర్వాహకులు బాలరాజు, బూరం.నవీన్, బి సాయికుమార్ ,వంశీ , ఎడ్విన్ కిషోర్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా కబడ్డీ క్రికెట్ పోటీ లవిజేతలకుబహుమతుల అందజేత

- పోటీలు నిర్వహించిన మాజీమునిసిపల్ చైర్మన్ కుడుముల సత్యం
-మండల పార్టీ అ ధ్యక్షుడు కురుమ సాయిబాబాలను అభి నందించిన ఎమ్మెల్యే






**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరంన్యూస్**
:సంక్రాంతి పర్వదినాన్ని పుర స్కరించుకొని ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కాంగ్రె స్ మండల పార్టీ అధ్యక్షుడు కురుమ సా యిబాబా వేరువేరుగా నిర్వహించిన మద న్ మోహన్ కబడ్డీ క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు శనివారం ఎ ల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు ఈ పోటీలను నిర్వహించి యువతను ప్రోత్స హించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు కుర్మ సాయిబాబాలను ఆ యన అభినందించారు కబడ్డీపోటీలోమొ దటి బహుమతి రూ51,000 హాజీపూర్ తాండ రెండో బహుమతి రూ.21,000 ఎ ల్లారెడ్డి ఏ టీం మూడవ బహుమతి రూ11 000 భిక్కనూర్-మాచాపూర్ సంయుక్త వి జేతలుగా నిలిచాయి వీరికి ప్రైజ్ మనీ తో పాటు కప్పులను ఎమ్మెల్యే అందజేశారు అ నంతరం ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి లో మినీ స్టేడియంఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు కృషి చేస్తాననితెలిపారు మినీట్యాంక్ బండ్ పెద్ద చెరువు కట్టపై లై టింగ్ ఫుడ్ కోర్ట్ వాకింగ్ ట్రాక్ సైతం ఏర్పా టు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారా యణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కు రుమ సాయిబాబా మార్కెట్ కమిటీ చైర్ ప ర్సన్ రజిత వెంకటరామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఐలయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు.

## సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు
## సిపిఐ ఎం ఆధ్వర్యంలో కాసాని ఐలయ్య సంతాప సభ



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 25 /అక్షరం న్యూస్ :**
సిపిఐ ఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య మృతి ప్రజా పోరాటాలకు సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. శనివారం గుండెపోటుతో మృతి చెందిన కాసాని ఐలయ్య మృతికి సంతాపంగా స్థానిక బండారు చంద్రరావు భవనంలో ఐలయ్య చిత్రపటానికి పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ సుజాతనగర్ పంచాయతీ సర్పంచిగా పార్టీ జిల్లా రాష్ట్ర నాయకుడిగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత కాసాని ఐలయ్య కు దక్కుతుందని అన్నారు. నిస్వార్థ ప్రజా నాయకుడిగా ప్రజా పోరాటాల పెద్దదిక్కుగా ఉన్న ఐలయ్య అకస్మాత్తుగా మృతి చెందటం కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసిందని అన్నారు. సుదీర్ఘకాలంగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఐలయ్య ఎన్నో విజయాలు సాధించారని కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ పరిసర ప్రాంతాలలో ఇండ్ల పోరాటాలు నిర్వహించి పేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత ఐలేఖ దక్కుతుందని అన్నారు. ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురైన పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ రాష్ట్ర మహాసభలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో గుండెపోటుతో ఐలయ్య మృతి చెందటం విచారకరమని రాష్ట్ర మహాసభలో సైతం ఐలయ్యకు నివాళులు అర్పిస్తున్నామని శరత్ బాబు స్పష్టం చేశారు. ఈ సంతాప సభకి పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు అధ్యక్షత వహించగా సంతోష్ కుమార్ లీలావతి జీవనజ్యోతికుంజా శీను, అజయ్ కుమార్ ఎంవిఎస్ నారాయణ కొరడా శ్రీనివాసరావు రాయల రాములు బి జి ఎల్ పి దాసు మురళీకృష్ణ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి పట్టణాన్ని స్మార్ట్ సిటీగాతీర్చి దిద్దుతా

**5.15 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణాన్ని స్మార్ట్ సి టీగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మదన్మో హన్ అన్నారు శనివారం పట్టణంలోనిపలు వార్డులలో 5.15 కోట్ల రూపాయల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనచేశారుఅనంతరంనూ తనబస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలిం చారు ఈ సందర్భంగామాట్లాడుతూ బస్టాం డ్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జ రుగుతున్నాయనిత్వరలోనేనూతన బస్టాం డ్ ను ప్రారంభిస్తామని తెలిపారు నియోజ కవర్గ చరిత్రలో ఎన్నడూ జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరుగుతుంద ని అన్నారు పనులకు నిధుల కొరత లేకుం డా పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు కాం ట్రాక్టర్లతో మాట్లాడుతూ పనుల పురోగతిని తెలుసుకుంటున్నామని అన్నారు మంచి నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్లను ఆ దేశించినట్లు అధికారులకు యుద్ధ ప్రాతిప దికన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ని ర్మాణములో నాణ్యత లోపంలేకుండా చూ సుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోముని సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మార్కెట్ కమి టీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి వార్డ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అ ధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహి ళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సెల్ ఫోన్ పోయిన చోరీకి గురైన సిఈఐఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరం న్యూస్: సెల్ ఫోన్ పోయిన చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి పొందవచ్చని ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ గణేష్ తన సెల్ ఫోన్ గత సంవత్స రం జూలై నెలలో పోగొట్టుకోగా సిఈఐ ఆర్ ద్వారా దానిని స్వాధీనం చేసుకుని శనివా రం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో బాధితునికి అందజేశారు సెల్ ఫోన్ అందుకున్న బాధి తుడు ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపాడు

## విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డిపట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివా రం విద్యార్థినిలకు ఈసీఎస్ ఫౌండేషన్ వా రి ఆధ్వర్యంలో ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు డాక్టర్ మృదుల కిరణ్ కుమార్ చంద్రశేఖరన్ దంపతులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశంపై విద్యార్థినిలకు అవగాహన క ల్పించారు10వ తరగతి పరీక్షలకు ఏ విధం గా సంసిద్ధులు కావాలో తెలియజేస్తూ వారి లో ఆత్మస్థైర్యాన్ని పెంచుతూ ప్రేరణ కల్పిం చారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మండల విద్యాధికారి ఎ వెంకటేశం వారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్ర మంలో పాఠశాలఉపాధ్యాయ బృందం వి ద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## త్రాగునీటికిఇబ్బందిపడుతున్నగ్రామస్తులు
### స్పందించని సంబంధిత అధికారులు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని ఐదవ వార్డ్ కొత్తపల్లి గ్రామంలో తీవ్ర త్రాగునీటి సమస్య నెలకొంది గ్రామానికి త్రా గునీరు సరఫరాచేసే బోరుబావి కాలిపోయి మూడు రోజులు గడుస్తున్నా పట్టించుకునే నాథుడేలేడని గ్రామస్తులు తీవ్రఆవేదన వ్య క్తం చేస్తున్నారు తప్పని పరిస్థితులలో వ్య వసాయ పొలాల వద్ద ఉన్న బోరు బావుల నుంచినీటిని తెచ్చుకుంటున్నామని వాపో తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికా రులు వెంటనే స్పందించి నీటిసమస్యను ప రిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు



## ఎల్లారెడ్డిఎస్సీగురుకులంలోభారతరాజ్యాం గం ఫోటో ఎగ్జిబిషన్ అండ్ మేకింగ్ ఆఫ్ ఇండి యా కార్యక్రమం




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరం న్యూస్:**
భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 75 వసంతాలు పూర్తిచేసుకుని 76వ వసంతంలో అడుగు పెడుతున్న సం దర్భంగా ఎల్లారెడ్డి తెలంగాణ సోషల్ వెల్ఫే ర్ రెసిడెన్షియల్ పాఠశాలలో రాజ్యాంగం పై ఆవశ్యకత అవగాహన రాజ్యాంగం యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఫోటోఎగ్జిబిషన్ ఆన్ మే కింగ్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ అ నే కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్ర మాన్ని జిల్లా గురుకులాల ఎంట్రన్స్ టెస్ట్ నోడల్ అధికారి జీనాగేశ్వర్ రావు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాం గం పట్ల విద్యార్థులకు పూర్తి అవగాహన ఉండాలనీ అన్నారు.తన స్వంత ఖర్చుల తో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన అధ్యా పకులు శివ కిషోర్ ను శాలువాతో సత్కరిం చారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యా ర్థులు పాఠశాల సిబ్బంది జిల్లాలోని పలు వురు ఎస్సీ గురుకులాల ప్రిన్సిపాల్ లు పా ల్గొన్నారు

## వ్యాసరచనలో ఉత్తమ బహుమతులు అందుకున్న విద్యార్థినీలు విద్యార్థులు

**భవ్యశ్రీ ని అభినందించిన జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 25/ అక్షరం న్యూస్ :**
15 వజాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్య , డ్రాయింగ్ , వ్యాసరచన పోటీలలో భాగంగా ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితిష్ పాటిల్ శనివారం బహుమతులు అందజేశారు. అందులో భాగంగా భద్రాచలం కొర్రాజుల గుట్ట నన్నపనేని పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కంచర్లపల్లి భవ్యశ్రీ కి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డ్ అందించారు. ఓటు హక్కు ను వినియోగించుకోవాలని వ్యాసరచనలో జిల్లా స్థాయిలో గుర్తింపును దక్కించుకుంది. పౌరులు అందరూ నిష్పక్షపాతంగా ఎన్నికల్లో ఓటు వెయ్యాలని మతం , జాతి , కులం , వర్గం , బాషా బేధాలు లేకుండా ఎటువంటి వత్తిళ్లకు ప్రభావితం కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కు వలన ఉపయోగాలు తెలుపుతూ ప్రధమ బహుమతికి ఎన్నికైంది. నన్నపనేని పాఠశాల ఉపాధ్యాయులు బి. కృష్ణ , స్వర్ణాంజలి లతో పాటు సహచర ఉపాధ్యాయులు సహకరించారని విద్యార్థి భవ్యశ్రీ తెలిపింది. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బహుమతి అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2025

**"ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు"**

**సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్,**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 25/ అక్షరం న్యూస్ :**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం ఆర్టీఏ యూనిట్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తుదారులకు మరియు వివిధ వాహనాల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతివేగం వంటి కారణాలతో వాహనదారులు అనేక ప్రమాదాలకుగురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకరి నిర్లక్ష్యంతోనే చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ "ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు" అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా నియమాలు పాటిస్తూ, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, భద్రంగా ప్రయాణం చేయాలి అని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు.

ద్విచక్ర వాహనం మీద ప్రయాణం చేయువారు హెల్మెట్, కార్లు ప్రయాణం చేయువారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించి.. తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రవి,డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ కు స్పెషల్ అవార్డ్

**గవర్నర్ చేతులమీదుగా అవార్డు స్వీకరణ**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 25 /అక్షరం న్యూస్ : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ స్పెషల్ అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన 15వ నేషనల్ ఓటర్ల దినోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిఓ రాహుల్ అవార్డు స్వీకరించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బెల్లంపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బి.రాహుల్ ఐఏఎస్ విజయవంతంగా నిర్వహించిన విధులకు గాను ఈ ప్రత్యేక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రత్యేక అవార్డును అందుకున్న భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ని ఐటీడీఏ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన అభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్న పిఓ రాహుల్ ఐఏఎస్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



# ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్‌కు బాలల హక్కుల పై శిక్షణ...

## స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్

**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)**







చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో స్కోప్ ఆర్డి ఆధ్వర్యంలో స్థానిక టీటీడీసీ భవనం నందు బిఎస్ఎన్ఎల్ ,ఎయిర్టెల్ ,వెలాసిటీ ,హై రిచ్, ఎగ్జిస్టెల్ ,రెయిన్బో నెట్ తదితర అంతర్జాల సేవల ఉత్పాదకులకు(ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్) ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని సంస్థ డైరెక్టర్ ఎమ్మెల్ ప్రసాద్ తెలిపారు. అంతర్జాలాన్ని వినియోగించేటప్పుడు బాలలను ఏ విధంగా సురక్షితంగా ఉంచాలో వారు ఎటువంటి లైంగిక మానసిక వేధింపులకు గురికాకుండా ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో అనే విషయాల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ సెల్ డిఎస్పి ఫణింద్ర శర్మ విచ్చేసి మాట్లాడుతూ నేటి ఆధునిక డిజిటల్ సమాజంలో ప్రతి ఒక్కరూ అంతర్జాల్లాన్ని వినియోగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. అదే సమయంలో బాలలు మహిళలు రకరకాల వేధింపులు గురవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు.

వీటిని నిరోధించడానికి సర్వీస్ ప్రొవైడర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలలకు అనవసరమైనటువంటి కంటెంట్ను డెలివరీ కాకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.

సైబర్ మోసాలు బ్యాంకు మోసాలు లాటరీలక్కీ డ్రా తదితర మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే 1930 నెంబర్ కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు.

స్కోప్ ఆర్ డి డైరెక్టర్ ఎమ్మెల్ ప్రసాద్ మాట్లాడుతూ బాలలు ఆన్లైన్ వేధింపులకు గురి కాకుండా ఆ విషయాల పట్ల జిల్లా స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో శిక్షణా కార్యక్రమాలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు సామాజిక మాధ్యమాలైనా ఫేస్బుక్ ,ఇన్స్టాగ్రామ్ ,యూట్యూబ్, వాట్సప్ తదితరాలను బాలలు వినియోగించినప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగించడం వల్ల బాలల్లో జ్ఞాపకశక్తి తగ్గిపోయి ఆలోచన సామర్థ్యం దెబ్బతిని చిన్న వయసులోనే అనేక రకాలైన మానసిక వ్యాధులతో బాధపడుతున్నారని కావున అందరం కలిసి బాలలను సురక్షితంగా ఉంచడానికి కృషి చేయాలని తెలిపారు .

జిల్లా బాలల పరిరక్షణ అధికారిని శ్రీమతి విష్ణు వందనాలు మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.



ప్రస్తుతం ఈ అంతర్జాల అని కి సంబంధించిన బాలల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు కావున అందరూ తగు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు

బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వీస్ ప్రొవైడర్లు సేవలు అందించడానికి ప్రతి ఇంటికి వెళతారు కావున వారితో వారి పిల్లల తోటి మాట్లాడి అంతర్జాల వినియోగం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. తల్లిదండ్రులు లేని సమయంలో బాలలు అంతర్జాలాన్ని వినియోగించాల్సి వస్తే అనవసరమైన కంటెంట్ వారు చూడకుండా వాటి ప్రభావం పడకుండా ఫిల్టర్స్ లేదా బ్లాకింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

సైబర్ సెక్యూరిటీ నిపుణుడు అఖిల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాలలు ఆన్లైన్లో ఏ విధంగా వేధింపులకు గురవుతున్నారు అనే విషయాలను జరిగిన యదార్థ సంఘటనలు ఆధారంగా తయారు చేసిన వీడియోలను చూపిస్తూ ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు, సైబర్ సెల్ ఎస్ఐ రంజిత్ కుమార్, ఎస్సై విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, అఖిల్ టెక్నాలజీస్ బాధ్యులు అఖిల్ మరియు బిఎస్ఎన్ఎల్ బాధ్యులు ప్రసాద రావు, కాంత రావు , సుబ్బారావు, వెలాసిటీ నెట్వర్క్ ప్రతినిధి నాగేశ్వరావు, ఎయిర్టెల్ బాధ్యులు శ్రావణ్ కుమార్, ఎక్సిస్టెల్ బాధ్యులు నాగేశ్వరరావు , లోకల్ యూట్యూబ్ ఛానల్ బాధ్యులు ఉపేందర్ వెంకట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారం..



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 25 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైరా జూనియర్ కళాశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శనివారం పదివేల రూపాయలతో అల్పాహారం అందించారు. అనంతరం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుల్లో రాణించాలని పట్టుదలతో సాధించాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కన్న కలలను సాకారం చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో ఎదగాలని ఇప్పటినుండి సమాజ సేవ కూడా అందించాలని తెలిపారు యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు సెక్రటరీ అపూర్ రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు టీచర్లు చంద్రశేఖర్ కృష్ణ లలిత దేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ హద్దురాళ్లు

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు
## తహసీలార్. రమేష్



**కరీంనగర్/ చిగురుమామిడి/జనవరి 25(అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండల కేంద్రంలోని పాంబండ శివారులో 840, 841 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిలో శనివారం కొందరు అక్రమంగా హద్దురాళ్లు ఏర్పాటు చేస్తున్నారు.దినిపైన తహశీల్దారు ముద్దసాని రమేష్ కు పిర్యాదు అందింది.సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఆయన, ఇరు వర్గాల వాదనలు విన్నారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హద్దురాళ్లు వేయింపు కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమి సంబంధిత సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి అని తెలిపారు. చట్టాన్ని చేతులకు తీసుకో రాదని.. చట్ట వ్యతిరేక చర్యలు పాల్పడితే వారు ఎంతటి వారైనా వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పేద పద్మశాలి కుటుంబాలకు అండగా పద్మశాలి ఉద్యోగుల సంఘం

## పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.25/అక్షరం న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలంగాణ రాష్ట్రపద్మశాలి ఉద్యోగుల సంఘం (టిపి.యు.ఎస్ ) క్యాలెండరు 2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు సేవాభావం తో పనిచేస్తూ సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని, ఉద్యోగులు ఒకరికొకరు సహకరించుకుని, నిరుపేదల అవసరాలకు సహాయంచేస్తూ వారికి అండగా ఉండే సేవాకార్యక్రమాలు చేస్తూ అందరి మన్నలను పొందాలని ఆకాంక్షించారు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తోటి ఉద్యోగులకు, పేద విద్యార్థులకు, పేద పద్మశాలీల కుటుంబాలకు పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉపయోగకరమైన కార్యక్రమాలు చేస్తున్నామని, రాష్ట్ర స్థాయిలో కూడా చాలా మంది సంఘం ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు, ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన వారిని సత్కరించటం జరుగుతుందని, రాష్ట్ర కార్యాలయం మరియు అన్ని జిల్లా కార్యాలయాలలో మ్యారేజ్ బ్యూరో లునిర్వహిస్తున్నామని, సేవా కార్యక్రమాలు అన్ని కూడా ఉద్యోగులు సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని, రాష్ట్ర పద్మశాలి సంఘానికి స్వంత కార్యాలయ భవనం కూడా హైదరాబాద్ లో కల్గివున్నదని వివరించారు .ఉద్యోగులు చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనంతుల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, అసోసియేట్ అధ్యక్షులు గొట్టిముక్కుల



మహేందర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొండ సర్వేశ్వర రావు, చిప్ప వెంకటరమణ, జాయింట్ సెక్రెటరీలు కొండి పద్మజ, పాసికంటి మాధవి (వరంగల్) లతో పాటు ప్రాథమిక సభ్యులు వేముల రాజేశ్వర్ మరియు ఇతర సంఘం సభ్యులు కుచన మనోహర్, వెంకట రత్నం, పిండిపోలు బుజ్జికన్నయ్య తదీతరులు పాల్గొన్నారు.

# ముత్తారం మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

- ప్రతి పౌరుడికి ఓటు హక్కు బ్రహ్మాస్త్రం లాంటిది
- ఆచి తూచి వినియోగించుకోవాలి- తహసిల్దార్ పి .సుమన్...




**పెద్దపల్లి జిల్లా /ముత్తారం / జనవరి 25 / అక్షరం న్యూస్ :**

"ఓటును మించింది ఏమీ లేదు" – "నేను కచ్చితంగా ఓటు వేస్తాను" అనే స్లోగన్ తో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు తహసిల్దార్ పి. సుమన్ ముత్తారం మండల కేంద్రంలో శనివారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటు హక్కును వినియోగించుకో వడంలో భారతదేశ పౌరులందరూ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత ,నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల వాతావరణాన్ని ఏర్పరచుకొని జాతి , మతం, కులం, భాష ,వర్గం బేధాలు లేకుండా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని విద్యార్థులు ప్రభుత్వ అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ ,నాయబ్ తహసిల్దార్ ఎండి. షఫీ, సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్ ,గిర్దవార్లు పి రాజబాబు, శ్రీధర్, కళాశాల ప్రిన్సిపల్ ,అధ్యాపకులు, పంచాయితీ కార్యదర్శులు ,రెవెన్యూ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ యువ నాయకుడు షేక్ సైదా గృహప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే జారే..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 25/ అక్షరం న్యూస్**

దమ్మపేట మండల పరిధిలోని మందలపల్లి నందు ఏర్పాటుచేసిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ విచ్చేసి సైదాకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల కాంగ్రెస్ నాయకులు పర్వతనేని వరప్రసాద్, ధారా రంగారావు తదితర కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.



# బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల నిర్వహణ భేష్

## మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఫిషరీస్ డైరెక్టర్, సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ. :డా. ప్రియాంక అల



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.24/ అక్షరం న్యూస్**

బాలికల మైనార్టీ గురుకుల పాఠశాల నిర్వహణ, పనితీరు భేష్ అని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్, సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ.డా. ప్రియాంక అల కొనియాడారు. కొత్తగూడెం పట్టణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్, సివిల్ సప్లై మేనేజింగ్ డైరెక్టర్ ఎండీ.డా. ప్రియాంక అల ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భగా మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మొటిక్స్ అందుతున్నాయా లేదా అని వాకబు చేసారు. మైనార్టీ గురుకుల పాఠశాల సిబ్బంది పనితీరు నిర్వహణ బాగుందని, విద్యార్థినీలకు డైట్ మెనూ ను సిబ్బంది అమలు చేస్తున్నారని, సిబ్బంది హాజరు శాతం మరియు పాఠశాల పరిసరాల పరిశుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, ఆర్.ఎల్సి.ఎంజె అరుణకుమారి, ప్రిన్సిపల్ ఎంఏ ఫర్వీన్ బేగం ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటు హక్కు- మన హక్కు..

## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రతిజ్ఞ..






**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 25 (అక్షరంన్యూస్)**

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి జీవంఅని, స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.ఈరోజు దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యత వివరించడం జరిగింది.భారతదేశ పరోక్ష ప్రజాస్వామ్యంలో ఎన్నికల చాలా కీలకమని ,ఈ ఎన్నికల నిష్పక్షపాతంగా, నిజాయితీగా జరపటానికి జనవరి 25, 1950న రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో ఎన్నికల కమిషన్ను నియమించడం జరిగిందని ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. 2011 సంవత్సరము నుంచి భారతదేశంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఏర్పడినజనవరి 25న తలుచుకుని జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని నిష్పక్షపాతంగా, నిజాయితీగా ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఓటర్ల చేత ఓటు ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావటం పట్ల హార్షం

## -హర్షం వ్యక్తం చేసిన ఏమ్మార్పీఎస్ జిల్లా యూత్ -అధ్యక్షులు దీకొండ కుమార స్వామి



**చొప్పదండి/ కరీంనగర్,జనవరి 25 (అక్షరం న్యూస్ )**

మంద కృష్ణ మాదిగ కు పద్మ శ్రీ అవార్డు ప్రజా వ్యవహారము పైన తెలంగాణ దళిత బిడ్డకు రావడం చాలా సంతోష కారం అని, అలాగే రిపబ్లిక్ డే శుభాకాంక్షలను ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యువత అధ్యక్షులు కుమారస్వామి ఎమ్మార్పీఎస్ తెలిపారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -25(అక్షరం న్యూస్ )**
ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పల్లె ఎల్లవ్వ కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును లబ్ధిదారురాలికి మండల కేంద్రం లో శనివారం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, సీఎం రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలను అనారోగ్య సమయంలో ఆదుకుంటున్నదని అన్నారు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి వారికి అండగా ఉండడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారుపేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని,గత పది సంవత్సరాల కాలంలో ఎన్నడులేని విధంగా ప్రజాల ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి లకు లబ్ధిదారులు.కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి అన్నం శ్రీధర్ రెడ్డి మామిండ్ల ఆంజనేయులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# దమ్మపేట ఉన్నత పాఠశాల నందు తల్లిదండ్రులకు అవగాహన సదస్సు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ జనవరి 25/ అక్షరం న్యూస్:-**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు శనివారం చేశారు. ఈ సమావేశంలో స్థానిక పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని ఉపాధ్యాయులు సూచించినటువంటి సలహాలను పాటిస్తామని తెలిపారు. ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి ప్రధానోపా ధ్యాయురాలు శ్రీమతి ఉషారాణి మాట్లాడుతూ పాఠశాల నందు అభ్యసించిన విద్యను తమ ఇళ్ల వద్ద విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో చదివే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు పై ఉందని, సక్రమంగా చదివిస్తే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క జనన ధ్రువీకరణ పత్రాలు కూడా సరియైన పద్ధతిలో లేవని త్వరలో అవి కూడా సరి చేయించుకోవాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -25(అక్షరం న్యూస్ )**
హాస్పిటల్ లో వారికీ అయినా వైద్య ఖర్చుల నిమిత్తం ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామానికి చెందిన మేర శ్రీనివాస్ రు 22.500 వేల విలువ గల చెక్కు మ్యాకల కరుణాకర్ కు రు.47.500 రూపాయల విలువ గల చెక్కు కోటగిరి లిఖిత కు రు 20.000 వేల రూపాయలు విలువ గల మంజూరు అయినా సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు. గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో కలసి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. .ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని,



కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చని తెలిపారు లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి ఏళ్ళ బాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. .ఈ కార్యక్రంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ ప్యాక్స్ డైరెక్టర్ కరెడ్ల కొండల్ రెడ్డి ఊరడి ప్రశాంత్ ఒన్నాజీ పేట హరీష్ చిట్టబోయిన రఘు. కరెడ్ల కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి..
## అన్నారుగూడెం సెక్రటరీ వెంకటేశ్వర్లు



**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 25 (అక్షరంన్యూస్)**
18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని అన్నారు గూడెం సెక్రటరీ వెంకటేశ్వర్లు సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం హైస్కూల్ విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు వజ్రాయుధం అన్నారు. ఓటు ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్మించవచ్చునన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజ, ఉపాధ్యాయులు రామారావు,లాల్ సాహెబ్,అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## కాల్వ శ్రీరాంపూర్‌లో
## జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 25 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ ప్రారంభించి బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్, మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును డబ్బుకు అమ్ముకోకుండా సద్వినియం చేసుకోవాలని ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి బాధ్యత ఓటును ఒక ఆయుధంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శంకర్ గౌడ్, మండల విద్యాధికారి రమేష్, ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో
## 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ.....







**ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 25 (అక్షరంన్యూస్)**
వైరా స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 జనవరి 25 నుండి ప్రతి సంవత్సరము ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నా మని బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, చెప్పిన అబ్రహం లింకన్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది, అని దేశ రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే సాధనం, అని ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఆయుధం అని ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 326 మనకు ఓటు హక్కు కల్పించిందని, ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటు ఒక విలువ, అని రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా కుల, మత, జాతి, వివక్ష లేకుండా 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి రాజకీయ సమానత్వాన్ని చాటుతుందని, ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరు కూడా ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు .ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ ఎస్ ఎస్ పి ఓ. లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, నాగలక్ష్మి, నరేంద్ర, చైతన్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తీగల సత్యనారాయణ పోరాటం చిరస్మరణీయం



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 25.**
మానుకోట తొలి శాసనసభ్యులు తీగల సత్యనారాయణ పోరాటం చిరస్మరణీయమని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ప్రభుత్వ విప్ వైద్యులు జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కోణం సాంబశివరావు లు కొన్ని ఆడారు. శనివారం
జిల్లా కేంద్రంలోని మూడు కోట్ల సెంటర్ వద్ద సీపీఐ నేతలు బి.విజయ సారథి, అజయ్ సారథిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీపీఐ శతాబ్ది ఉత్సవ సభలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ,ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ,మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.అనంతరం వీర తెలంగాణ సాయుధ పోరాట సెప్టెంబర్ - 17 స్ఫూర్తి చిహ్నం మరియు మహబూబాబాద్ సీపీఐ మాజీ ఎమ్మెల్యే,సాయుధ పోరాట నేత కా ఎఎ తీగల సత్యనారాయణ రావు విగ్రహం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు గారు,చాడ వెంకట్ రెడ్డి గారు,మున్సిపాల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి గారు,సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును అందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలి
### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



**జ్యోతి నగర్ఎన్టిపిసి, జనవరి 25: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, కుల మత వర్గ భేదం అనేది లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతో ఉందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో సమావేశం నిర్వహించి ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి సమతా సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధర వేణి మధు, దుర్గం వెంకట నరసయ్య తదితరులు, పాల్గొన్నారు.


## మహా పాదయాత్ర పోస్టర్లను ఆవిష్కరించిన స్వామీజీలు



**మద్నూర్ /జనవరి 25 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
శ్రీ శ్రీ శ్రీ సద్గురు సిద్ధి లింగప్ప స్వామీజీ ఆధ్వర్యంలో సుంకిని నుండి కొలనుపాకు శ్రీ శ్రీ శ్రీ అది జగత్ గురు రేణుక చార్య మహా పాదయాత్ర పోస్టర్లను మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో స్వామి నాగ భూషణం ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. నాగ భూషణం స్వామి మాట్లాడుతూ కొలనుపాకు యాత్ర సుంకిని (పోతంగల్ ) నుండి బయలు దేరాటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు మద్నూర్, జుక్కల్, బిచ్కుంద, పిట్లం, కొడపగల్ డో%శీ%గ్లీ మండలాలకు చెందిన భక్తులు దైవ భక్తితో 11 రోజుల పాదయాత్ర కొరకు వచ్చే వారు మార్చ్ 03 న ఏనుబురా రాచన్న గుడి నుండి , బీర్కూర్, బరం ఏడిగి పోతంగల్, కొయ్యగుట్ట, ఎల్లారెడ్డి, లింగంపేట్, రామాయంపేట్, గాజ్వెల్, కొలనుపాకు వరకు 11 రోజుల పాదయాత్ర 6 గురు 1) శ్రీ నాగభూషణం స్వామి (దామరాంచ ), 2) సంతోష్ స్వామి (సుంకిని ), 3) బస్వారాజ్ స్వామి ( ధర్మబాద్ చించొలి ), 4) శ్రీ రాజు స్వామి (కుర్లా ), 5) శ్రీ సిద్దేశ్వరా మహారాజ్ (వాణి జావాలి ), 6) శ్రీ రాచప్ప స్వామి (బరం ఏడిగి ) స్వాముల సమక్షంలో 11 రోజుల పాదయాత్ర భక్తి శ్రద్ధ తో కొనాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర వయస్సు పై బడిన వారు, నడవలేని స్థితిలో ఉన్నా వారికి వాహన సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు.మహా పాదయాత్ర లో పాల్గొనే భక్తులకు, అల్పాహారం, భోజనం, వసతి గృహాలు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కావున మార్చ్ 03 నుండి మార్చ్ 12 వరకు నిర్వహించే శ్రీశ్రీశ్రీ అది సద్గురు రేణుక చార్య పుణ్యక్షేత్రం కొరకు మహా పాదయాత్ర లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క దైవ భక్తిని చాటుకోవాలని కోరారు.మెనూర్ గ్రామంలోని లింగాయత్ సభ్యులకు మహా పాదయాత్ర అవగాన కల్పించి పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. పోస్టర్ల ఆవిష్కరణలో జంషెడ్ వార్ అశోక్ పటేల్, జూబ్రే సురేష్, గోవింద్ సెట్, అంజయప్ప, సాయి బాబా కామట్ వార్, నాగేష్ పటేల్ (కుర్లా )తదితరులు పాల్గొన్నారు.

## టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యకుడిగా విజయ్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 25 :ద**



టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో శనివారం టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యకుడిగా లోక్కుంట్ల సృజన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల బాలరాజు, ట్రెజరర్గా దుబ్బాక హరీష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సూనావత్ కుమార్, ఇమ్మడిశెట్టి రఘురాం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ టెన్నికాయిట్లో జిల్లాను రాష్ట్ర స్థాయిలోనే అగ్ర స్థానంలో నిలబెట్టగానికి అంకిత భావంతో కృషి చేస్తా అన్నారు, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


# దొంగతనాలు అరికట్టడంలో ప్రత్యేక శ్రద్ధ వహించండి

### కన్వెక్షన్ శాతం పెంచాలి -నాన్ బెయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూట్ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలి
### ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సి.సి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలి : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్




రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి ,ఎసిపి , సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యు ఐ కేసులు, గ్రేవ్ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ ఎస్టీ యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... పోలీస్ స్టేషన్ ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి దాని గురించి డిసిపి, ఎసిపి , సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు.నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్ లో ఉన్న ఆర్ ఎఫ్ ఎస్ ఎల్, ఎఫ్ ఎస్ ఎల్, పి ఎంఎ, డిఎన్ఏ, మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు.?? ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి. పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికల పై పర్యవేక్షణ ఉండాలి. కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో జరిగినవా లేదా అని తెలుసుకోవాలి నిందితులను పట్టుకొన్నారా అనే వివరాలు తెలుసుకోవాలి. ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని, సూచించారు.??నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తోటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి సిసి కెమెరాల ప్రాముఖ్యత, ఉపయోగం పై ప్రజలకు అవగాహనా కల్పించి కెమెరాల ఏర్పాటు కు కృషి చేయాలి.అసహజ మరణాలు, మిస్సింగ్ కేసుల గురించి డి సి పి, ఎసిపి , సిఐ ల స్థాయిలో ప్రత్యేకంగా రివ్యూ చేయాలి. మహిళలు, బాలికలు మిస్సింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టి త్వరితగతిన కేసులు పరిష్కరించాలని, ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు. అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తగు విధంగా పరిష్కరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలి. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రతి సబ్ డివిజన్, ప్రధాన పట్టణ పోలీస్ స్టేషన్ లలో తప్పనిసరిగా డ్రోన్ ఉండాలి. డ్రోన్ సహాయంతో పెట్రోలింగ్ నిర్వహించాలి. పోలీస్ డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా ప్రజల రక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు నియంత్రణకు ఏరియల్ నిఘా కూడా జరుగుతుంది అని ప్రజలకు భరోసా కల్పించాలి. బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి , ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని, ప్రజావాణి, %జజజ% ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతిన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి.గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి గారు అధికారులకు సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ పనితీరు ఫీడ్ బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్స్ ను ఏర్పాటు చేసిన ప్రజలకు అవగాహనా కల్పించాలి. గతం సంవత్సరం కంటే ట్రాఫిక్, ఎన్ఫోర్స్మెంట్ శాతం పెరగాలి, నేరాల శాతం తగ్గాలి. పెండింగ్ ట్రయల్ గ్రేవ్ కేసులలో వాదనల సమయం లో తప్పనిసరిగా లు గౌరవ కోర్ట్ కు హాజరై పబ్లిక్ ప్రాసిక్యూటర్ తో మాట్లాడి నిందితులకు తప్పక శిక్ష పడేలా కృషి చేయాలి.నాన్వెలబుల్ వారెంట్ ఎగ్జిక్యూట్ కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలి.లిత్రీ లేయర్ పద్ధతి ద్వారా నాన్ బైలబుల్ వారెంట్ ఎగ్జిక్యూట్ చేయాలి మొదట కమీషనరేట్ పరిధిలోని, రెండు రాష్ట్ర పరిధిలో, మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్ బి డబ్ల్యు ను విభజించి ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ చేయాలని సిపి సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యం కల్పించాలి. స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలి. ఈ చాలన్స్, రోడ్డు ప్రమాదలకు ప్రధాన కారణం అతి వేగం కావున స్పీడ్ గన్ తో అతివేగం తో ప్రయాణం చేసే వారికి జరిమానాలు విధించాలి అని సూచించారు. ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏసీపీ ట్రాఫిక్ నరసింహులు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్, ఏ ఓ శ్రీనివాస్, సిసి అర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, కృష్ణ, శ్రీధర్,ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్,సిసి హరీష్, తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జంగా ప్రభాకర్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్,పెదపల్లి జిల్లా, జనవరి 25 అక్షరం న్యూస్:** మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన నిరు పెద కుటుంబమైన కొత్తపల్లి లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి జంగా ప్రభాకర్ రెడ్డి కాంట్రాక్టర్ 20 కేజీల బియ్యం, తో పాటు వెయ్యి రూపాయలు నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిటిసి కౌసల్య శంకర్, మాజి సర్పంచ్ గోనె శ్యామ్, మాజీ వార్డ్ సభ్యులు బొమ్మల సదయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 25.** ఓటర్ల దినోత్సవాన్ని పురపాలక సంఘ కార్యంలో ఘనముగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యంలో పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజన్ రెవెన్యూ అధికారి కృష్ణవేణి, మండల రెవెన్యూ అధికారి భగవాన్ రెడ్డి, పురపాలక సంఘ కమిషనర్ నోముల రవీందర్ లు అధికారులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ శ్రీధర్, ఏఈ కుమార్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జనవరి 25 (అక్షరం న్యూస్):** భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు వెంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన 2025 వ సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ భవనంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు చల్మెడ లక్ష్మి నరసింహారావు, బిఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ న్యలకొండ అరుణ రాఘవరెడ్డి, బిఆర్ఎస్ కార్మిక విభాగం రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం గొప్ప విషయం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**పెద్దపల్లి ప్రతినిధి జనవరి 25 అక్షరం న్యూస్** పెద్దపల్లి మున్సిపల్ సమావేశ లో శనివారం రోజున మున్సిపల్ కౌన్సిల్ ఆత్మీయ వీడ్కోలు సమావేశాలకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింత కుంట విజయరమణ రావు హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గం సభ్యులను, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డిని ఘనంగా ఎమ్మెల్యే విజయరమణా రావు సత్కరించారు.తదుపరి ఎమ్మెల్యేని మున్సిపల్ పాలక వర్గాల సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ చేసేందుకు ప్రజాప్రతినిధులకు గొప్ప అవకాశం ఉంటుందని అన్నారు. కోట్ల ఆస్తులు ఉన్న ఎవరూ నమస్తే పెట్టరని, నిరుపేద అయినప్పటికీ ప్రజా ప్రతినిధికి పదిమంది నమస్కారం చేస్తారని అన్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించిన పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజల ఆశీర్వాదంతో తిరిగి కౌన్సిల్ కు రావాలని కోరుకున్నారు. ప్రజలతో మమేకమై సేవ చేసే దృక్పథం ఉన్న వారిని ప్రజలు మళ్ళీ ఆశీర్వదిస్తారని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ప్రపోజల్స్ మేరకు పలుమార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన స్వర్గీయ కొంతం శ్రీనివాస్ రెడ్డి శిలాఫలకాన్ని పురపాలక సంఘంలో ఏర్పాటు చేస్తామని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పెద్దపల్లి మున్సిపాలిటీకి డిసాస్టర్ మేనేజ్మెంట్ కోసం టాస్క్ ఫోర్స్ వెహికల్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాల పాటు పెద్దపల్లి, పట్టణ ప్రజలకు సేవలు అందించిన కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ మమత రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,పాలకవర్గం సభ్యులు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు హామీ ఇవ్వకుంటే ప్రజాభిప్రాయ సేకరణలో నిరసనలు... 28న ఎన్టిపిసి బంద్

### మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** నిర్వాసిత గ్రామాల అభివృద్ధితోపాటు కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన వసతులు సౌకర్యాలు కల్పించేందుకు ఎన్టిపిసి యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఈనెల 28న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో నిరసనలు బంద్ కార్యక్రమం చేపడతామని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ అన్నారు. శనివారం ఎన్ టి పి సి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశలో నిర్మించే 2400 మెగావాట్ల కొత్త ప్రాజెక్టుకు ఈ నెల 28న పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టిందని అన్నారు. ఎన్ టి పి సి విద్యుత్ ప్రాజెక్టుల వల్ల ఇప్పటికే కాలుష్యం పెరిగిపోతుందని అన్నారు, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చేపట్టే విధానాలను ప్రకటించాలని అన్నారు, ఎన్ టి పి సి ప్రాజెక్టు పరిధిలో సుమారు 4000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని వారి పిల్లల చదువుల కోసం కార్పొరేట్ స్థాయి స్కూల్ ఏర్పాటు చేసి ఉచిత విద్యాబోధన అందించాలని అన్నారు, అదేవిధంగా కార్మిక కుటుంబాల వైద్య సదుపాయం కోసం మెరుగైన ఆసుపత్రిని ఏర్పాటుచేసి ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా నిర్వాసిత గ్రామాలు ప్రభావిత ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి పనులను వివరించాలని కోరారు వీటితోపాటు తెలంగాణ ప్రాజెక్టు యాష్ పాండ్ కోసం సేకరిస్తున్న 600 ఎకరాల భూమిలో నిర్వాసిత గ్రామాలకు అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించాలని అన్నారు వీటిపై ఎన్టిపిసి యాజమాన్యం స్పందించి ప్రకటించకుంటే ఈ నెల 28న జరిగే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఎన్టిపిసి పట్టణ బంధు తో పాటు నిరసన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక రావు కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కృష్ణవేణి టిఆర్ఎస్ ఎన్టిపిసి పట్టణ అధ్యక్షుడు శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# మద్నూర్ కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవంపై అవగాన ర్యాలీ







**మద్నూర్ /జనవరి 25(అక్షరం న్యూస్ -కామారెడ్డి )** మద్నూర్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం నుండి గాంధీ చౌక్ గుండా జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ముజిబ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గాంధీ చౌక్ వరకు ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినియులు ఓటరు స్లోగన్ పలుకుతూ గాంధీ చౌక్ వరకు వెళ్లడం జరిగింది. ర్యాలీ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులు డప్పు, బ్యాండు బాజా తో ర్యాలీని ఉత్సాహ పర్చడం జరిగింది. గాంధీ చౌక్ లో జిల్లా అదనపు కలెక్టర్ స్వయంగా ఓటరు ప్రతిజ్ఞ చదువుతూ విద్యార్థుల ద్వారా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఒక ఆయుధం తో సమానం అనీ తెలిపారు. ఓటు హక్కు కలిగిన వారు తప్పకుండ ఓటు హక్కును వేసి వినియోగించుకోవాలని తెలిపారు. సమాజం లో మార్పు మన అందరి ద్వారానే ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు ద్వారా ఒక మంచి నాయకునికి ఎన్నుకొని గ్రామాలను అభివృద్ధి పర్చుకోవడం లో మన పాత్ర ముఖ్యమైనదాని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి వారు ఓటు హక్కు కోసం అప్లయి చేసుకొని ఓటు హక్కు కలగాలని కోరారు. జాతీయ ఓటరు దినోత్సవం 2025 ను భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది , అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని ఓటుహక్కు విలువను కాపాడాలని అన్నారు. నిజాయితీ పరులకు ఓటు వేయడం ద్వారా సుస్థిర ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. చదువుకున్న అర్హత కలిగిన వారు బాధ్యతగా ఓటు వేయడం బాధ్యతగా గుర్తించాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అందరికీ సమానులే అని వివరించారు. దేశంలో 2024 లో జరిగిన ఎన్నికల్లో 99 కోట్ల మంది ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోగా 66 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. 1950 సంవత్సరంలో భారత సంఘం ఏర్పాటు అయ్యిందని, 2020 నుండి జాతీయ ఓటరు దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం సమావేశానికి హాజరైన వారందరిచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి ముందు భారత ఎన్నికల కమీషనర్ సందేశాన్ని వినిపించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి సర్టిఫికెట్, మెమెంటో లు అందజేశారు. వయో వృద్ధురాలు, యంగ్ ఓటర్లను, థర్డ్ జెండర్ లను శాలువాలతో సత్కరించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు విలువను గుర్తించాలని కోరారు. ఇంటికి వెళ్లి తమ తల్లిదండ్రుల కు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతాన్ని తెలియజేసి ఓటు శాతన్ని పెంచాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ముజిబ్, ఎంపీడీఓ రాణి, మండల విద్య అధికారి రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌలవార్ హన్మాండ్లు స్వామి, యుత్ మండల అధ్యక్షులు హన్మంత్ యాదవ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ల బృందం సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినియులు పాల్గొన్నారు.

# 30వ డివిజన్ సీతానగర్లో మూడు కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ 31 డివిజన్ సీతానగర్లో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ శనివారం ఉదయం ప్రారంభించారు చేశారు. అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ తో మరియు మేయర్ బంగి అనిల్ కుమార్ గారితో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మూడు కోట్ల అభివృద్ధి పనులను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. దాదాపు 3 కోట్లతో 30వ డివిజన్లో సీతానగర్ లో రోడ్డు మరియు వాటర్ యూజీడి, వినాయక మండపం దగ్గర యూజుడి మరియు రోడ్డు, మల్లికార్జున్ నగర్ లో బ్రిడ్జి, అంబేద్కర్ నగర్లో అంబేద్కర్ భవన్ , రెల్లి వాడలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు కూడా అధైర్య పడవద్దు ప్రజా పాలన ప్రభుత్వం మీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి. లిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ ,అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని సదుద్దేశంతో గ్రామ సభలు పెట్టడం జరిగిందనీ అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దుమన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా అలాగే మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తించేలా చేస్తామని ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి,ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం. 300 కోట్ల రూపాయల నిధులతో రామగుండం నియోజకవర్గం లో సిసి రోడ్, డ్రైనేజీ, త్రాగునీరు, దర్గా కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది, రామగుండంలో 1౭800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా బండల బాబు ప్రాజెక్ట్ లోకి మీరు అందించి ఆ ప్రాంతం రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది నీ తెలిపారు. ఈ లికార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ ఇంచార్జ కమిషనర్ అరుణశ్రీ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ , ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ మహంకాళి స్వామి నెల కంటి రాము స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు



# రామగుండం కార్పొరేషన్ చివరి సర్వసభ్య సమావేశంలో జ్ఞాపకాలు తలుచుకున్న కార్పొరేటర్లు

## రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి నా బాధ్యత ఎమ్మెల్యే మక్కాన్సింగ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం నియోజకవర్గంలోని రామగుండం కార్పొరేషన్ లో చివరి సర్వ సభ్య సమావేశం మేయర్ బంగి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే గారు పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ లో కార్పొరేట్ గా ప్రజలకు సేవ చేయనికి ఇన్ని రోజులుగా వీరందరికి అవకాశం రావడం జరిగింది , ఇప్పటి వరకు రామగుండం అభివృద్ధి కోసం వీరు అనేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది కార్పొరేటర్ల కు శుభాకాంక్షలు ,మీరు ప్రజా జీవితంలో ఇంకా అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఉండాలి రామగుండం అభివృద్ధి నా బాధ్యత, రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా మీ అందరి అభిప్రాయలు తీసుకొని ముందుకు పోతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామగుండంలో మార్పు మొదలైందని రానున్న రోజుల్లో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, మున్సిపల్ శాఖ, సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన 16వ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో పాటు ఇన్చార్జి కమిషనర్ జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సింగరేణి, ఎన్టీపీసీ,ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పాల్గొన్నారు. రేపటితో పదవీకాలం ముగియడంతో కొందరు కార్పొరేటర్లు గత స్మృతులను గుర్తుచేసుకొని కంటతడి పెట్టుకున్నారు. మిగతా కార్పొరేషన్ల మాదిరిగా కాకుండా రామగుండం కార్పొరేషన్ లో పూర్తిగా ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి అవిశ్వాసం పెట్టకుండా పాలకవర్గాన్ని కొనసాగించిన కార్పొరేటర్లకు మేయర్ అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ తమ డివిజన్ల లో పెండింగ్ లో ఉన్న పనులతో పూర్తిచేసేలా ఎమ్మెల్యే సహకరించాలని పలువురు కార్పొరేటర్లు రాజ్ ఠాకూర్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, తనపై నమ్మకంతో ఘన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ, నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు జయం లలిత్ కుమార్ కార్పొరేటర్లు మహంకాళి స్వామి కొలిపాక సుజాత కృష్ణవేణి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# పదకొండవ వేజ్ బోర్డులో పదవి విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ సమస్య ను పరిష్కరించండి.



**పెండింగ్ లో ఉన్న పి.పి.ఓ కాపిలు వెంటనే ఇవ్వాలి.**

**సి.ఎం.పి.ఎఫ్ కమీషనర్ తో పోను లో మాట్లాడిన ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి.**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి లో పదకొండవ వేజ్ బోర్డు లో రిటైర్డ్ ఉద్యోగులకు రావలిసిన సవరించిన పెన్షన్, పెరిగిన ఏరియర్స్ చెల్లించాలని, అదేవిధంగా వితంతు పెన్షన్ పొందేందుకు పెండింగ్ లో ఉన్న పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాఫీలు వెంటనే ఇవ్వాలని శనివారం గోదావరిఖని సి.ఎం.పి.ఎఫ్ కమీషనర్ పచౌరి గారితో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి పోను లో మాట్లాడగా, కమీషనర్ పోను లో మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు 2900 వరకు ఉన్నారని, వారికి ఫిబ్రవరిలో పెరిగిన పెన్షన్ ఏరియర్స్ తో పాటు సవరించిన పెన్షన్ చెల్లించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారని స్వామి పేర్కొన్నారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులు మరణించిన వారి భార్యలకు పెన్షన్ పొందేందుకు పెండింగ్ లో ఉన్న పెన్షన్ ఫేమేంట్ ఆర్డర్ కాఫీలు ఇంత వరకు ఇవ్వలేదని, దీని వల్ల వారు సకాలంలో పెన్షన్ పొందలేక పోతున్నారని, వారు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుపగా వాటిని కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ పేర్కొన్నారని ఆయన తెలిపారు.

## 26, 27, 28, మూడు రోజుల పాటు

# తాజొద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హజరత్ తాజొద్దీన్ బాబా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని గోదావరిఖని 46వ డివిజన్ కాకతీయ నగర్ లోని హజరత్ తాజొద్దీన్ బాబా దర్బార్ లో ఈనెల 26, 27, 28, మూడు రోజుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు దర్బార్ నిర్వాహకులు నారాదాసు సతీష్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12:30 సందల్ గంధం ఊరేగింపుగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా ఆటో స్టాండ్ నుండి ప్రారంభమై లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, ఉల్లిగడ్డల బజార్ మీదుగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. కులమతాలకతీతంగా జరిగే బాబా జన్మదిన వేడుకలకు భక్తులు వారి బంధువులు, స్నేహితులతో కలిసి పాల్గొనాలని కోరారు. మంగళవారం ఉదయం 8:30, దర్బారులో కూల్ పుణ్యవచనం కార్యక్రమం ఉంటుందని అన్నారు. భజనలు, ప్రార్ధనలు ఉంటాయని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు సతీష్ రావు తెలిపారు.



## ఎన్టీపీసీ (రామగుండం - తెలంగాణ)లో ఘనంగా జరిగిన శీతాకాల జెమ్-2024 ముగింపు వేడుక







జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఎన్టిపిసి రామగుండంలో నిర్వహిస్తున్న శీతాకాల గర్ల్ ఎంపవర్మెంట్-2024 ఐదు రోజుల శిక్షణ శిబిరం ముగింపు వేడుక కాకతీయ ఫంక్షన్ హాల్లో శనివారం జరిగింది నిర్వహించబడింది.రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల హెడ్ చందన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. తరువాత జెమ్ గర్ల్స్ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, బాలికల కృషి , అంకితభావం గొప్పదని అన్నారు. ఈ కోర్సులో నేర్చుకున్న విషయాలు జీవితంలో అమలు చేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న బాలికలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈనెల 21న ప్రారంభమైన ఈ కార్యక్రమం శనివారంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా బాలికలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత, జనరల్ మేనేజర్లు, విభాగ అధిపతులు దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు, యూనియన్ మరియు అసోసియేషన్ల ప్రతినిధులు, జం బాలికల తల్లిదండ్రులు మరియు ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

## తారుపల్లి యువకుడికి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 25 అక్షరం న్యూస్:

మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి ప్రశాంత్ పట్టుదలతో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు 2024లో గ్రూప్ ఫోర్ లో వార్డ్ ఆఫీసర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అసిస్టెంట్ ఇంజనీర్ ఫలితాలలో విజయం సాధించి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా ఎంపికయ్యాడు ఒక్క ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునే ఈ రోజులలో పట్టుదలతో కృషితో రెండు ఉద్యోగాలు సాధించి నేటి సమాజంలో యువతకు ఆదర్శంగా నిలిచాడు ప్రశాంత్ రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు అతని స్నేహితులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు

## బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు



పెద్దపల్లి టౌన్ జనవరి 25 అక్షరం న్యూస్

పెద్దపెల్లి జిల్లాలోని రంగంపల్లి లో గల బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025- 26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఐ. భాగ్యలక్ష్మి తెలిపారు ఐదవ తరగతి ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో 40 సీట్లకు గాను మైనార్టీలకు 30, బీసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2, ఓసీలకు 1 చొప్పున సీట్లు కేటాయించడం జరుగుతుందని, 2024-25 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి గాను నాలుగో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కు గాను పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు అర్హులని తెలిపారు. మైనార్టీలకు మొదట దరఖాస్తుల వారిగా, నాన్ మైనార్టీలకు లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేస్తామని, 6,7, 8వ తరగతుల్లో పరిమిత సంఖ్యలో బ్యాక్ లాగ్ మైనార్టీ కేటగిరి సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు విద్యార్థులకు నాణ్యమైన బోధనతోపాటు హాస్టల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్టు, అర్హత గల విద్యార్థినిలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని లేదా పాఠశాలకు వస్తే తామే దరఖాస్తు చేస్తామని, మరిన్ని వివరాలకు 7331170848 నెంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు

## టాటా ఏఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో అవగాహన ర్యాలీ



జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనం నుండి టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శనివారంగోదావరిఖని పట్టణంలో ఇన్సూరెన్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి సౌజన్యంతో సుమారు 100 మంది టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లీడర్లు ఏజెంట్లు ఈ ర్యాలీలో అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనం నుండి ఈ ర్యాలీని జిల్లా ఆపోప అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేణుశెట్టి నటరాజశేఖర్, చేతులమీదుగా జెండా ఊపి ఈ అవగాహన ర్యాలీని ప్రారంభించారు అడ్డగుంటపల్లి కళ్యాణ్ నగర్ లక్ష్మీ నగర్ రీగల్ సుమార్ట్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది చౌరస్తాలో ముఖ్యఅతిథిగా రామగుండం క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్రావు, ఐఎంఏ రామగుండం అధ్యక్షులు డాక్టర్ కేస శ్రీనివాస్, లైన్స్ క్లబ్ కోలేటి శ్రీనివాస్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, టెంట్ హౌస్ అధ్యక్షులు లింగమూర్తి, లతోపాటు ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ పాల్గొనడం జరిగింది అలాగే ట్రాఫిక్ ఎస్ఐ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, చంద్రశేఖర్, ఆదర్శ కుమార్, వర్మ, లీడర్ శాంతి, సృజన్, శ్రీకాంత్, రాజు, రామ్మూర్తి, విక్రమ్, అనిల్, చంద్ర ప్రకాష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి టౌన్ జనవరి 25 అక్షరం న్యూస్

పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ స్వర్గీయ కొంతం శ్రీనివాస్ రెడ్డి స్మారకార్థం పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు మరియు సిబ్బందికి కొంతం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు శివకృష్ణ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరన్ని ప్రారంభించిన అనంతరం మున్సిపల్ కార్మికులకు దగ్గర ఉండి పరీక్షలు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ముందుగా ఎమ్మెల్యేను వైద్య బృందం మరియు పలువురు ఘన స్వాగతం పలికారు అనంతరం ఓదెల మండలం కొలనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే విజయరమణరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంతం శ్రీనివాస్ రెడ్డి రెండుసార్లు వార్డ్ మెంబర్ గా రెండు సార్లు కౌన్సిలర్ గా దరిదాపు 19 సంవత్సరాలు వారు వార్డు ప్రజలకు ఎన్నో సేవలు అందించారని తను లేని లోటు ప్రతి ఒక్కరికి బాధాకరమని కొంతం శ్రీనివాస్ రెడ్డికి నాతో మంచి సంబంధం కలిగినటువంటి వ్యక్తి అని వారు నిత్యం పేద ప్రజలకు సేవ చేయాలనే పరితపించేవారని మున్సిపల్ సిబ్బందితో కూడా మంచి సంబంధాలు కొనసాగించారని వారి స్మారకార్థం చక్కటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నటువంటి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు కొంతం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన నేను తప్పకుండా హాజరవుతానని అన్నారు వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని అలాగే భగవంతుడు వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య షాహీధ సబీర్ ఖాన్.పైడ రవిపద్మ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప ఓదెల మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి బైరి రవి డిల్లీ శంకర్ మల్లయ్య చందు శంకర్ రామ కృష్ణ సంతోష్ నరేష్ సుధన్ స్వామి మాజీ సర్పంచ్ లు.ఎంపీటీసీ లు మరియు మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ డా,మహేశ్వర్ రెడ్డి కొంతం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మార్చి మొదటి వారం లోపు డబుల్ బెడ్ రూమ్ ల వద్ద మౌళిక వసతుల పనులు పూర్తి

......జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**లిలి2 బీ.హెచ్.కె వద్ద మౌలిక వసతుల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**కూనారం రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి–25 అక్షరం న్యూస్**



రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మ సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మౌలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని, చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు అవసరమైన విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, డ్రైయినేజ్ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, మార్చి మొదటి వారం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగిం చేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10 లోపు ఆర్మీ ప్రవేశ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి –25 అక్షరం న్యూస్**



ఆర్మీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కోసం ఆసక్తి గలవారు ఫిబ్రవరి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి నెలలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్ ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఆర్మీలో ఉద్యోగం సాధించడానికి శిక్షణ నిమిత్తం అభ్యర్థులకు ఉచిత వసతి తో కూడిన శిక్షణను అందిస్తున్నామని, ఈ గొప్ప అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్మీ ప్రవేశ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను జనవరి 26వ నుండి ఫిబ్రవరి 10 వరకు స్వీకరించడం జరుగుతుందని, పదవ తరగతి, ఆ పై చదివిన 17 1/2 నుండి 21 సంవత్సరాల లోపు వారు( 20– –2004 నుండి 20– %ూబస్త్ర%–2007 మధ్య జన్మించిన ) పెద్దపల్లి జిల్లాకు చెందిన వారిని అర్హులుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఉచిత శిక్షణ సంబంధించి మరిన్ని వివరాలకై గ్రామ పంచాయితీ సెక్రటరీ లేదా సంబంధిత మండల పోలీస్ ఎస్.ఐ ను సంప్రదించాలని , ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8309435264, 8333044460 9573688952 నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జనవరి 25 అక్షరం న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన కరంకొండ సాయికిరణ్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరింగ్ ఉద్యోగం సాధించిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం శాల్వాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాట్లాడుతూ యువత అనేక రకాలుగా వెళ్తున్న సందర్భంలో సాయికిరణ్ లాంటి యువకులు అనేక రంగాలలో ఉద్యోగాలు సాధించే విధంగా కృషి చేయాలని యువతకు స్ఫూర్తిగా నిలిచినటువంటి సాయికిరణ్ సన్మానిస్తే యువత మంచి సన్మార్గంలో నడవడానికి ఆస్కారం ఉంటదనే ఉద్దేశంతోనే వారిని సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఇలాంటి సాయికిరణ్ లాంటి వ్యక్తులు గతంలో కూడా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అమల్లోకి వచ్చిన తర్వాత కాల్వ శ్రీరాంపూర్ లో నలుగురు,ఐదుగురు ప్రభుత్వం నుండి యువకులు, యువతలు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం జరిగిందని గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా ఒక్క ఉద్యోగం ఇవ్వని పరిస్థితుల్లో ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉద్యోగులకు ఉద్యోగుల నోటిఫికేషన్ గానీ ఉద్యోగాల నియామక పత్రాలు యువత మంచి చదువులు చదువుకొని ఉద్యోగాలు సాధించే విధంగా అలాగే క్రీడల్లో కూడా నైపుణ్యం యువత నడవాలని దానికి ప్రతిఫలమే ఇలాంటి యువకులు ఉద్యోగాలు సాధిస్తే మంచి ఉద్యోగాలలో పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వొడ్నాల రమేష్, మద్దుల నరేష్, కరుపాకల మల్లేష్, కరంకుంట శ్రీనివాస్, జాలిగం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

## అదనపు కలెక్టర్ డి.వేణు

**ప్రతి ఓటరు తన ఓటింగ్ హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి**

**జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి – 25 అక్షరం న్యూస్**



ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మన దేశంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరుగుతాయని , ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వహిస్తారని, ఎవరు భయపడకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. 2025వ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో ఓటరు దినోత్సవం జరుగుతుందని, మనమంతా ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మన సమస్యలను పరిష్కరించే నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. లిభారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ను ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని కలెక్టర్ అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**ప్రమాదాల నియంత్రణకు మన వంతు కృషి చేయాలి**

**రొడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి – 25 అక్షరం న్యూస్,**



రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో ఆర్.టి.ఓ టి.రంగా రావు తో కలిసి పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రమాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి కూడా మార్గదర్శకాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణి వీడాలని అన్నారు. ప్రతి సంవత్సరం దేశంలో జరిగే లక్షా 70 వేల ప్రమాదాలలో లక్షా 30 వేల ప్రమాదాలు రొడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల నివారించవచ్చని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు. రోడ్డు పై ప్రమాదాలు క్షణ కాలంలో జరుగుతాయని, వీటిలో చనిపోయే వారిలో 75 శాతం పైగా కుటుంబ పోషకులే ఉంటున్నారని, మన నిర్లక్ష్యం వల్ల మన కుటుంబాలు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరు రొడ్డు భద్రతా ప్రమాణాల పాటించాలని అన్నారు. రొడ్డు పై మనం బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. టి జంక్షన్ దగ్గర ఊర్లలో నుంచి మెయిన్ రోడ్డు కు వచ్చే సమయంలో ఒకటి రెండు సార్లు రొడ్డుకు ఇరు వైపులా చూసుకోవాలని, ఇతర వాహనాలనం ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ అధికారులు సిబ్బంది చే రోడ్డు భద్రత ప్రమాణాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఎం. మధు, సంబంధిత ఆర్.టి.ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 4 నూతన పథకాల లాంచింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**ప్రతి మండలంలోని ఒక గ్రామంలో 4 పథకాల లాంచ్ ప్రోగ్రాం**

**పండగ వాతావరణం లాంచింగ్ కార్యక్రమం నిర్వహించాలి**

**ప్రతి పథకం జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా అప్రమత్తంగా ఉండాలి**

**లాంచింగ్ గ్రామాలలో ముందస్తుగా సీఎం సందేశం ప్రదర్శించాలి**

**నూతన పథకాల లాంచ్ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 25 అక్షరం న్యూస్**

4 నూతన పథకాల లాంచింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల లాంచ్ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తోలి కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,లి గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ–నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు లంచ్ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. లాంచింగ్ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఏస్ అన్నారు.

4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఏస్ పేర్కొన్నారు. 4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ



చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు మండల తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ వీడ్కోలు సమావేశం

- ప్రజా ప్రతినిధులు ప్రజాదరణ పొందేలా ఉండాలి.
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.






సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా)జనవరి 25 , అక్షరం న్యూస్.

ప్రజా ప్రతినిధులు ప్రజాధరణ పొందేలా వ్యవహరించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ వీడ్కోలు సమావేశం చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, రాజమల్లు ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై న ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాజకీయాలలో ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారు ప్రజలకు సేవలు అందించే విధంగా వ్యవహరించాలని, ప్రజాధరణ పొందిన వ్యక్తులు రాజకీయాలలో రాణిస్తారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ప్రజా పక్షంలో ఉన్న నిత్యం ప్రజల మధ్య ఉండేలా వ్యవహరిస్తే భవిష్యత్తులో చక్కటి నాయకులుగా ఎదుగు తారని అన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని ప్రజల మధ్య ఉంటే ఎప్పుడూ ఆధారమే ఉంటుందని అన్నారు. ఐదు సంవత్సరాలు కౌన్సిలర్లుగా మున్సిపల్ పరిధిలో సేవలు అందించి నేడు వీడ్కోలు పొందుతున్నారని రాజకీయాలలో ఐదు సంవత్సరాలు ఉండి వీడ్కోలు తీసుకోవడం సహజమే నని తిరిగి విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ కౌన్సిలర్లను మున్సిపల్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మేనేజర్ అలీముద్దీన్ తో పాటు కౌన్సిలర్లు పలువురు పాల్గొన్నారు.అనంతరం మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గ పదవీకాలం పూర్తి కావడంతో శనివారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరి మహేందర్, ముత్యాల రవీందర్, కందుకూరి ప్రకాష్ రావు తోపాటు పలువురు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ను పాలకవర్గం సన్మానించింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సమగ్రాభివృద్ధి కై కృషి చేస్తా.. కూరాకుల నాగభూషణం యాదవ్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

తెలంగాణ యాదవ మహాసభ నూతన జిల్లా అధ్యక్షులుగా కూరాకుల నాగభూషణం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక.. మహిళా జిల్లా కన్వీనర్ గా చిత్తారి ఇందుమతి యాదవ్..కార్యదర్శిగా గుమ్మా రోశయ్యఏకగ్రీవ ఎన్నిక.. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్ చైర్మన్ లలో, పార్టీ పదవులలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వంలో మంత్రివర్గంలో యాదవులకు అవకాశం కల్పించాలని, ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధి కోసం సమీకృత గొర్రెల మార్కెట్ కు కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాల కోసం కేటాయించడాన్ని విరమించుకొని యాదవులకే కేటాయించాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కూరాకుల నాగభూషణం యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు ఖమ్మం లో రోటరీ నగర్ లో మార్కస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కూరాకుల నాగభూషణం యాదవ్, కార్యదర్శిగా గుమ్మా రోశయ్య యాదవ్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ గా చిత్తారి ఇందుమతి యాదవ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కూరాకుల నాగభూషణం యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని యాదవుల అభివృద్ధి కోసంరాజు లేని పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు పగడాల నాగరాజ్ యాదవ్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్, మేకల సుగుణ రావు యాదవ్, బారి. మాల్సూర్ యాదవ్,చక్కిలాల మోహన్రావు యాదవ్, ముక్కాల కమల యాదవ్, కూరాకుల వలరాజు యాదవ్, ఎర్రబోయిన గోవిందరావు యాదవ్, చావలి నాగరాజు యాదవ్, గోసు వీరభద్రం యాదవ్, దూదిపాల రాంబాబు యాదవ్, మూడుముంతల గంగరాజు యాదవ్, కోడి లింగయ్య యాదవ్, సారిక రాము యాదవ్,ఇమ్మడి తిరుపతిరావు యాదవ్, రాసాల మోహన్ రావు యాదవ్ ,జడల వెంకటేశ్వర్లు యాదవ్, ఉమా శంకర్ యాదవ్, మీగడ శ్రీను యాదవ్,ధనియాకుల వీరస్వామి యాదవ్, అమరబోయిన వీరబాబు యాదవ్, చింతలచెరువు శ్రీనివాస్ యాదవ్, తెలగొర్ల లింగస్వామి యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, భారీ సురేష్ యాదవ్,పొదిల పాపారావు యాదవ్, దొంగల తిరుపతిరావు యాదవ్, చిలకల వెంకటేశ్వర్లు యాదవ్, తంగిళ్ళ ఉపేందర్ యాదవ్, కొర్లపాటి నాగేశ్వరరావు, దూదిపాల నరసింహారావు, కర్రీ కుటుంబరావు,మార్గం శ్రీనివాస్ యాదవ్, సారిక పాపారావు యాదవ్, జెట్టి రామారావు యాదవ్, మద్దబోయిన భాస్కర్ యాదవ్తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జనవరి 25, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కల్లెపల్లి కనకయ్య ఇల్లు శుక్రవారం రోజు సాయంత్రం ప్రమాద వశాత్తు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోవడం తో మాజీ ఎం. పి. పి పొన్నం నేని బాలాజీ రావు కోదురుపాక గ్రామ బి.అర్.ఎస్. నాయకులతో కలిసి శనివారం ఉదయం ఘటనా స్థలానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాలాజి రావు మాట్లాడుతూ సర్వస్వం కోల్పోయిన బీద దళిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎం. పి. పి వెంట టి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు సంకనపల్లి స్వామి , బాలాజీగౌడ్ శ్రీహరిగౌడ్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సువర్చలా హనుమత్ కళ్యాణం..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 25 (అక్షరంన్యూస్)

వైరా శాస్త్రి నగర్ లోని శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు రెండవ రోజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవాలు సువర్చల శ్రీ హనుమత్క కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు సత్యసాయి సేవా భక్తులు ఘనంగా జరిపించారు ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు అందుతాయని అన్నారు సత్యసాయి సేవకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పేదవారికి ఆర్థిక చేయూతనందించాలని కోరారు వేద ఘనపాటి మాట్లాడుతూ మనం ఏదైనా గొప్ప పనిని తలపెట్టాలన్న తలపెట్టిన పని పూర్తి చేయాలన్న ఆ ఆంజనేయుడు ఆదర్శంగా నిలుస్తాడని హనుమంతుడు అంత గొప్పవాడు కావడం కారణం ఆయన బ్రహ్మచర్యం దీక్ష అని కూడా చెబుతారని అన్నారు మరి అలాంటి హనుమంతునితో పాటుగా సువర్చల దేవిని కూడా పూజిస్తారని అన్నారు హనుమంతుడు గురువు సూర్యుడు అన్న విషయం అందరికీ తెలుసని సూర్యునితోపాటు ఆకాశంలో తిరుగుతూ ఆయన దగ్గర వేదాలను నేర్చుకున్నాడని నాపై నవ్యాకారులుగా పిలవబడే 9 వ్యాకరణాలు కూడా నేర్చుకోవాలనుకున్నాడని ఇప్పుడంటే పాణిని వ్యాకరణం ఒకటే ప్రచారలో ఉందని కానీ ఒకప్పుడు ఇంద్రసాంద్రం కౌమారకం అంటూ తొమ్మిది రకాల వ్యాకరణాలు ఉండేవని అన్నారు అయితే పెళ్లి అయిన వారికి మాత్రమే వీటన్నిటిని నేర్చుకునేందుకు అర్హత ఉంటుందని హనుమంతుడు ఏమో జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోవాలని పట్టుదలతో ఉన్నారని అన్నారు అనంతరం సువర్చల హనుమత్ కళ్యాణం తిలకించిన భక్తులకు తలంబ్రాలను అందజేశారు సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్ రావు విశిష్ట ప్రముఖులను సన్మానించారు సన్మాన గ్రహీతల్లో ఐదో వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులను చింత నిప్పు వెంకటయ్య భద్రాద్రి బ్యాంకు చైర్మన్ మరియు విశిష్టమైన రైతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు పి వెంకట్రావు ప్రోగ్రాం కన్వీనర్ జంధ్యాల గౌరీనాథ శాస్త్రి సమితి కన్వీనర్ సిహెచ్ శేష సత్య కుమార్ ఆర్ జె రత్నాకర్ కరెడ్ల సూర్యనారాయణ భూక్య వెంకన్న శ్రీరామన అచ్యుత్ భాస్కరరావు బ్రహ్మశ్రీ శ్రీ ష్ణ చంద్రశేఖర్ సమన్వయకర్తలు సింధు ప్రవర్ణ రంగా వాసవి మాదినేని నాగరాణి యన్నం మాణిక్యమ్మ రాయల అన్నపూర్ణ రాయల రోజా తదితరులు పాల్గొన్నారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి..

- జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలి...
- కృష్ణమాదిగ 1994 డిమాండ్ పాతచింతకాయ పచ్చడి...
- మాదిగ జేఏసీ 12శాతం డిమాండ్ శాస్త్రీయమైనది.
- ఫిబ్రవరి 2న హైదరాబాద్లో జరిగే విద్యార్థి..
- యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి..
- పార్లమెంట్లో చట్టం చేయకుండా మాదిగలను మోసంచేసింది బిజెపి పార్టీ..
- డప్పుల మోతకు వచ్చేది ఎమ్మార్పీఎస్ ముసుగులో బిజెపి, ఆర్ఎస్ఎస్, బీఆర్ఎస్ కార్యకర్తలు
- విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

తెలంగాణలో మాదిగల జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలని మాదిగ జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేము ఎస్సీ వర్గీకరణ 7శాతం గల కృష్ణ మాదిగ డిమాండ్ కు పూర్తిగా వ్యతిరేకం అన్నారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం మాదిగ జేఏసీ, ఎస్సీ ఉప కులాల సంఘ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ పాత చింతకాయ పచ్చడి లాగా 1994 లో ఉన్న డిమాండ్ కు మూడు దశాబ్దాల కాలం తర్వాత డిమాండ్ కు ఎంతో వ్యత్యాసం ఉందని విమర్శించారు. మాదిగ జేఏసీ డిమాండ్ ప్రకారం తెలంగాణ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారిగా వర్గీకరణ జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. మహబూబ్ నగర్ లో ఎస్సీలో 90 శాతం మాదిగలు ఉన్నారని, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి లలో 20శాతం, మిగతా జిల్లాల్లో మాలల కంటే మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. 90శాతం ఉన్న మాదిగలకు 7 శాతం రిజర్వేషన్లు, 10 శాతం ఉన్న మాలలకు 6శాతం. కృష్ణ మాదిగ వర్గీకరణ వల్ల మాలలకు లాభం కలుగుతుందన్నారు.

### మాదిగలను మోసం చేసింది బిజెపి పార్టీ

సికింద్రాబాద్ పెవిలియన్ గ్రౌండ్లో మోడీ మీటింగ్ పెట్టి పార్లమెంట్లో చట్టం చేస్తానని మోసం చేసిందు. ఇంతలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి ఓట్లు వేయించుకున్న మోడీని పార్లమెంట్ లో చట్టం చేయాలని కృష్ణ మాదిగ బిజెపిని ఎందుకు డిమాండ్ చేయడం లేదన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడా వర్గీకరణ ఎందుకు అమలు జరగడంలేదని నిలదీశారు. హైదరాబాద్ డప్పుల మోతకు వచ్చేది ఎమ్మార్పీఎస్ ముసుగులోని బిజెపి, ఆర్ఎస్ఎస్, బీఆర్ఎస్ వాళ్లేనని విమర్శించారు. వర్గీకరణ రావద్దని కోరుకునే వారిలో కృష్ణ మాదిగ, వివేక్ లు ఉన్నారన్నారు. కృష్ణ మాదిగ ఉద్యమం మొత్తం బిజెపి కోసం, వివేక ఉద్యమం కేవలం మంత్రి పదవి కోసమేనని దుయ్యబట్టారు. కృష్ణ మాదిగ ఈ వర్గీకరణ ఉద్యమాన్ని మరో 4 యేండ్లు నడిపి వచ్చే ఎలక్షన్లలో బిజెపికి ఓట్లు వేయించి బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నాడని విమర్శించారు. 30 ఏళ్ల ఉద్యమంలో మాదిగలకు ఒరిగిందేమీ లేదన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి వర్గీకరణ చేద్దాం ..

సుప్రీం తీర్పుకు వెంటనే వర్గీకరణను అమలు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్గీకరణ అమలుతో పాటు 30 ఏళ్లుగా నష్టపోయిన మాదిగల అభివృద్ధి కోసం ఆయనను కన్విన్స్ చేసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్రూమ్ లు, లోన్లు, ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 2న హైదరాబాద్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థి యువగర్జన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మట్టి గురుమూర్తి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్,

దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు, బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు మోటం సైదులు, తెలంగాణ మాదిగ పోరాట సంఘం ఎల్ వెంకటేశ్వర్లు, చర్మకారుల అధ్యక్షురాలు ఇటికల లత, వడ్డెర సంఘం నాయకులు బత్తుల నగేష్, రాయల రాంబాబు, విజయ్ కుమార్, గద్దల వేణుబాబు, మేకల సత్యనారాయణ, మురళి, కనకపూడి వీరస్వామి, కొండపల్లి మధు, నంద్రు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడి వద్ద నిర్మించిన శివాలయం విగ్రహ ప్రతిష్ట..

- పాల్వంచలోని వివిధ దేవాలయాలకు ఆహ్వానం పూజల్లో పాల్గొన్న...
- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ, జనవరి 25 (అక్షరంన్యూస్) పాల్వంచ మండలం పరిధిలో జగన్నాథపురం లో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకదుర్గదేవస్థానం ( పెద్దమ్మ గుడి) ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, శ్రీ కనక దుర్గ అమ్మవారి పంచమ పుష్కర కుంభాభిషేకం, కళ్యాణ మండపం, అన్నదాన సత్రం ప్రారంభోత్సవం కార్యక్రమాల పూజలు ఫిబ్రవరి 6 తేది నుండి 10 తేది వరకు జరగనున్న సందర్భంగా దేవస్థానం ద్వారా పాల్వంచలోని 60 దేవాలయాలకు ఆహ్వాన పత్రికలతో పాటు అమ్మవార్లకు చీర, సారె, పసుపు, కుంకుమ జాకెట్, కండువాలు, ప్రసాదాలతో ఆహ్వానాలు పంపారు. ఇందులో భాగంగా పెద్దమ్మతల్లి దేవస్థానం నిర్వాహకులకు పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారా చార్యులు, నిర్వాహకులు స్వాగతం పలికారు. మైసమ్మ తల్లి దేవాలయంలో లిపూజారి పురాణం సుమన్ శాస్త్రిలి, కమిటీ సభ్యులు పెద్దమ్మ తల్లి దేవస్థానం నిర్వాహకులకు స్వాగతం పలికారు ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజారి గోవర్ధన రంగాచార్యులు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జరిగిన పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రధాన పూజారి రమేష్, మాజీ డైరెక్టర్ ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, బ్రాహ్మణ సమాజం ముక్తేవి ప్రసాద్, మృత్యుంజయ శర్మ, కొండపల్లి కృష్ణార్జున రావు, రమాదేవి, రంగమ్మ, కిలారి సుజాత, సీతక్క, రాఘవమ్మ, కృష్ణవేణి, సోములపల్లి శ్రీదేవి, వంగా రమేష్, మనసం శరత్, మల్లేష్లి తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన డీసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25( అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కోటయ్య మాతృమూర్తి జక్కంపూడి శ్యామలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అంతేకాకుండా గత నెలలో భార్య చంద్రమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈరోజు జరిగిన శ్యామలమ్మ దశదినకర్మ కార్యక్రమాలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కేవలం ఒకే ఒక నెలలో ఒక వ్యక్తి తన భార్యను తన తల్లిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఆ లోటు ఎవరు పూడ్చలేనిదని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎలాంటి దుర్వ్యసనం లేని మంచి మనిషి జక్కంపూడి అని, అలాంటి వ్యక్తికి ఇలాంటి కష్టం రావడం దురృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, ఎస్.కె రబ్బానీ పాషా శీలం పుల్లయ్య పాటిబండ్ల ప్రసాదు, అంబడిపూడి భద్రయ్య, అంబడిపూడి మల్లికార్జున్ , చల్ల మల్లయ్య అంబటిపూడి వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటయ్య, జక్కంపూడి నగేష్ జక్కంపూడి ఉపేందర్, పల్లె వెంకట రాములు బాదావత్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు**



జనగామ జిల్లా/ రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 25 : క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని రామరాయనిబంగ్లా గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడుతూ కబడ్డీ ఆటపై గ్రామీణ క్రీడాకారులలో మరింత ఆసక్తి కలిగించడానికి ఇలాంటి క్రీడోత్సవాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడలతోపాటు తో పాటు చదువుల్లో కొనసాగాలని అన్నారు, క్రీడల వల్ల యువతకు జీవితంలో ఎదురయ్య ఆటుపోట్లను తట్టుకునే మానసిక స్థైర్యం ఏర్పడుతుందన్నారు, కబడ్డీ క్రీడోత్సవాలను తన సొంత ఖర్చులతో నిర్వహించడానికి ముందుకు వచ్చిన తాజా మాజీ సర్పంచ్ బక్క యాదగిరి అభినందనీయుడని, క్రీడోత్సవాలలో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.నరేష్, మేకల నరేందర్, కోళ్ల రవిగౌడ్, బక్క యాదగిరి, నామాల బుచ్చయ్య, బక్క జంపయ్య, గడ్డమీది కిరణ్, గాదె మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మెరుగు కర్ణాకర్, వడ్లకొండ శివప్రసాద్, హరీష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# చదువుకు పేదరికం అడ్డుకాదు ...

- ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు...కృష్ణ
- ఘనంగా ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ వేడుకలు



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

చదువు కు పేదరికం అడ్డుకా దని, నిర్దిష్ట ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అని ఎస్ బిఐటి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ డే వేడుకలు శని వార%శీ% స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అన్నారు.26 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించి%శీ%దని తెలిపారు.తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలలో, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.దీనిలో భాగంగా పలువిభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఇంచార్జీ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు...

# వైరా లో హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి ...

- చెరువులు, ప్రభుత్వ భూములు కాపాడాలి..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా,25 (అక్షరంన్యూస్)

వైరా పరిధిలో చెరువులు కుంటలు, ప్రభుత్వ భూములు కాపాడేందుకు హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో కబ్జాలకు గురి అయిన చెరువులు , ప్రభుత్వ భూములు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ తోపాటు వందల ఎకరాల ప్రభుత్వ భూములు, చెరువులు భూములు కబ్జా చేసి నీటి నిల్వ సామర్థ్యం తగ్గి చివరి భూముల పంటలకు నీరు అందడం లేదు అన్నారు, కోట్ల రూపాయలు విలువచేసే భూములు కబ్జా చేసి విక్రయం చేస్తున్నారు అని అన్నారు, ప్రైవేట్ వ్యక్తులు నుంచి ప్రభుత్వ భూములు కాపాడేందుకు హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, వడ్లమూడి మధు, పాసంగులపాటి రవి, మోదుగు వెంకట్, ఖాసిం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజానికి అండగా ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

క్రైస్తవ సమాజానికి అన్ని వేళలా ఎఐసిసి అండగా ఉంటుందని ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ అన్నారు. శనివారం సత్తుపల్లి మండలం బి గంగారం గ్రామంలో షాలేమ్ గ్రేస్ ప్రార్ధన మందిరము నందు ఎఐసిసి సేవకుల సమావేశం రెవ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు రెవ ఏనోష్ కుమార్,జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవ తెళ్ళ నిర్మల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతకాలంగా ఆయా ప్రాంతాలలో క్రైస్తవులపై, క్రైస్తవ సమాజంపై ప్రత్యక్షంగా పరోక్షంగా జరుగుతున్న దాడులను ఎఐసిసి తీవ్రంగా ఖండిస్తుందని సమాజం మొత్తం ముక్తకంఠంగా ఖండించవలసిన అవసరం ఉందని అన్నారు. క్రైస్తవ సమాజం చేస్తున్న మేలు, ప్రేమించడం ప్రార్థించడం క్రైస్తవుల లక్షణంగా గుర్తించవలసిన అవసరం ఈ సమాజమునకు ఉన్నదని అన్నారు. సమాజ క్షేమమే క్రైస్తవ లక్షణమని అన్నారు. ప్రభుత్వం క్రైస్తవ సమాజం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించాలని వారు కోరారు. క్రైస్తవ సమాజానికి అవసరమైన మౌలిక వసతులు ఆయా మాండల కేంద్రాలలో స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కెనడిరాజు, ప్యాట్ అధ్యక్షులు జయరాజు,జిల్లా నాయకులు పాస్టర్ కొత్తపల్లి మేశక్, రాబర్ట్ విల్సన్ సంజీవరావు, దాసరి నతానియేలు, మండల అధ్యక్షులు ఒనేసిం,దేవదానం, జాన్, జాన్ పరంజ్యోతి,మహేష్,నాగేశ్వరావు, దయాకర్, సమర్పణ పాల్, జీవన్ కుమార్, రాజశేఖర్,గొడ్ల సుధాకర్,పలువురు సేవకులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక..

అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసిసి) సత్తుపల్లి అధ్యక్షులు ఖమ్మం పాటి రవి, ఉపాధ్యక్షులు శూభాకర్ బెన్ని, ప్రధాన కార్యదర్శి రాయల ప్రభాకర్, కోశాధికారి కొత్తపల్లి ఏసుబాబు, జాయింట్ సెక్రెటరీ విజయ్ పాల్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ అజయ్, ప్రేమ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ధర్మసమాజ్ పార్టీలో చేరిన ఆరేపల్లి జయకర్ బాబు



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) జనవరి 25, అక్షరం న్యూస్.

బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు ఆరెపల్లి జయకర్ బాబు బి ఎస్ పి కి రాజీనామా చేసి శనివారం ధర్మ సమాజ్ పార్టీ లో చేరారు.రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ జయకర్ బాబు ను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇదే సందర్భంలో మండలంలోని ఐత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన న్యాతరి లచ్చయ్య బీఎస్పీకి రాజీనామా చేసి ధర్మసమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు ముఖేష్, పెద్దపల్లి పట్టణ ధర్మసమాజ్ నాయకులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి. శ్రీసుధా, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు శనివారం సాయంత్రం నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ చేరుకున్న న్యాయముర్తులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# జడ్పీహెచ్ఎస్ ఏనుకూరులో ఓటర్ దినోత్సవం..




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

జడ్పిహెచ్ఎస్ ఏనుకూరులో ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం

జరిగిందని ప్రధానోపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు .ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఓటర్ దినోత్సవ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.18 సంవత్సరాల వయసు గలిగిన వారందరూ ఓటు హక్కు కలిగి ఉంటారని ,వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని మంచి ప్రజాప్రతినిధులు ఎన్నుకోవాలని కోరారు. ఈ పాఠశాలలో ఉదయం ప్రార్థన సమయములో ఉపాధ్యాయులు విద్యార్థులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత పాఠశాలలో రంగోలి అంటే ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు విద్యార్థులకునిర్వహించి గెలుపొందిన వాళ్ళకి బహుమతి జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల కమిటీ చైర్మన్ జి వెంకటలక్ష్మి ,కార్యక్రమ నిర్వహణ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు విజయలక్ష్మి, భీమ్ సింగ్ మరియు శ్రీధర్, కస్తూరి, పుల్లయ్య, శంకర్రావు, చంద్ర ప్రకాష్, వర్జిన్య, రాంబాబు, నరసింహారావు ,సులోచన, హథిరాం, కృష్ణవేణి లు పాల్గొన్నారు.బహుమతులను సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయిని శ్రీమతి బి విజయలక్ష్మి అందించారు.

# నాలుగు జిల్లాల క్రికెట్ విజేత ఖమ్మం..




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా, 25 (అక్షరంన్యూస్)

మానుకోట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారం రోజులు పాటు నాలుగు జిల్లాల ఫోటో వీడియో గ్రాఫర్స్ కు పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియం లో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఫైనల్లో ఖమ్మం ఇల్లెందు టీమ్ లు తెలపడగా ఖమ్మం టీం విజేతగా నిలిచింది. గెలుపొందిన ఖమ్మం జిల్లా టీమ్ కు మహబూబాబాద్, ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రెడ్ ఇన్ కలర్ ల్యాబ్ డైరెక్టర్లు రామ్ లక్ష్మణ్ తోట సుభాష్ బాబురావు బంటి కిషోర్ వేణు బాలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరికపల్లి పరామర్శ..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా,25 (అక్షరంన్యూస్)

పెద్ద మునగాల గ్రామ పంచాయితీ లో అనారోగ్యము తో బాధ పడుతున్న పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి అద్దైర్య పదవద్దు అండగా ఉంటానని తెలిపారు. దూరి ప్రవీణ్ దేరంగుల వేంకటి లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సోల శ్రీను మారికంటి ఎల్లయ్య దాసరి వీరబాబు తదికమల్ల తిరపతి రావు పల్లికంటి నరేష్ దెగల కిరణ్ పవన్ కళ్యాణ్ నాగయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ సుజాతను సన్మానించిన అభిమాన సంఘాల నాయకులు..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా,25 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత దంపతుల

పెళ్లిరోజు సందర్భంగా సుజాత అభిమాన సంఘ నాయకులు హైదరాబాదులో తమ నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. దంపతులకు వస్త్రాలను అందించారు. కాల్వ సుజాత రాష్ట్ర అభిమాన సంఘం అధ్యక్షులు గ్రంధి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శనివారం పుట్టిన రోజు జరుపుకుంటున్న కాల్వ సుజాతకు శుభాకాంక్షలు తెలియజేశారు నిండా నూరేళ్లు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు మిట్టపల్లి నాగి మిట్టపల్లి రాఘవరావు మైలవరపు శ్రీనివాసరావు ఇల్లెందుల సందీప్ గుండెల రవికుమార్ బండారు కృష్ణారావు రాయల నాగేశ్వరరావు తాటికొండ రాము తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి కొండా సురేఖ



వరంగల్ జిల్లా /క్రైమ్ /ఉర్సు గుట్ట /అక్షరం న్యూస్ : ఉరుసుగుట్ట జక్కలొద్ది క్రాస్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. అదే సమయంలో అటుగా వెళుతున్న మంత్రి కొండా సురేఖ వెంటనే తన కాన్వాయ్ దిగి క్షేత్రగాత్రుడికి సహాయం అందించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తి వివరాలు తీసుకొని సొంత కాన్వాయ్ లోని వాహనం పంపి హాస్పిటల్ లో అడ్మిట్ చేయాలని తన సిబ్బందిని ఆదేశించారు.క్షేత్రగాత్రుడికి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చేర్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తక్షణమే మెరుగైన వైద్య సాయం అందజేయాలని ఎంజీఎం ఆసుపత్రి సూపరిండెండెంట్ తో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు.ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చి ఏదైనా సాహాయం అవసరం ఉంటే సంప్రదించాలని చెప్పారు.

# ఇటుక బట్టీలను సందర్శించిన మండల విద్యాధికారి



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 25, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామ పరిధిలోని ఎం.బి.సి ఎల్బీసీ ఇటుక బట్టీలను మండల విద్యాధికారి ఏ రాజయ్య శనివారం రోజు సందర్శించారు. ఇటుక బట్టీలలో దాదాపు 20 మంది స్కూలు వెళ్ళాల్సిన వయసున్న బాల బాలికలను గుర్తించారు. వీరికి ఇటుక బట్టి ఆవరణలో తగు వసతులతో కూడిన పాఠశాలను ఏర్పాటు చేసి వారికి విద్యా బోధన అందించాలని లేదా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వీరిని నమోదు చేయించాలని ఇటుక బట్టి యజమానులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు వీ. సదానందం జి. రామచంద్రం లు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు డప్పులు పంపిణీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 25: డప్పు కళాకారులను ప్రోత్సహించడానికి మండలంలోని గబ్బెట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడుమహ్మద్ రంజాన్ ఆధ్వర్యంలో 20 మంది మాదిగ డప్పు కళాకారులకు శనివారం డప్పులు అందజేశారు. కార్యక్రమంలో రాగాల ఉపేందర్, రాజశేఖర్, తాళ్లపల్లి కుమారస్వామి, సురేందర్, వెంకటస్వామి, నర్సయ్య, యాకయ్య, ఎల్లయ్య, ఇంజకుమార్, బాబు, యాదగిరి, సుధాకర్, అరవింద్, అశోక్, దశరద, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిద్దాంరోడ్డు ప్రమాదల నుంచి ప్రాణాలను కాపాడుకొందాం. పర్యాటక శాఖ మంత్రి. కొండా సురేఖ



వరంగల్ జిల్లా/ క్రైమ్ /పోచమ్మ మైదాన్/ అక్షరం న్యూస్:పోచమ్మ మైదానంలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవేర్ నెస్ ర్యాలీ లో పాల్గొని, స్వయంగా ద్విచక్రవాహనాన్ని నడిపిన అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సురేఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ. ప్రమాదాలు అనుకోకుండా సంభవిస్థాయి అలాంటి సమయాలలో హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలను కాపోడుకోవచ్చు. ప్రాణాలు చాలా విలువైనవి. ప్రతీ ఒక్కరి కుటుంబంలో ఇంటి నుంచి పనుల మీద బయటకు వెల్లిన వాళ్ళు ఇంటికి తిరిగి వెల్లి వారి కుటుంబాల తో ఏటువంటి అనర్దాలు రాకుండా ఉండాలి అంటే రోడ్డు భద్రత పాటించండి అన్నారు.అనంతరం హెల్మెట్ ధరించి వాహనాన్ని నడిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కమిషనర్, అంబర్ కిషోర్. ఝ ఐఏఎస్, ట్రాఫిక్ ఏసీపీ. సత్యనారాయణ, వరంగల్ ట్రాఫిక్ సీఐ. రామకృష్ణ, మరియు సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# మండల కేంద్రంలో పట్టపగలే చోరీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 25: పట్టపగలే ఇంటి తాళం పగుల గొట్టి ఇంట్లోకి చొరబడి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని లూర్దు మాతా చర్చి పక్కన ఉన్న మేకల సోమిరెడ్డి ఇంటి తాళం పగులగొట్టి దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న రూ.30 వేల నగదుతో పాటు భూమి పత్రాలను దొంగిలించారు. మేకల సోమిరెడ్డి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళం పటులగొట్టి చోరీకి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు

# బీజేఎంసీ ఏడవ వార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు కార్పొరేటర్ పద్మావతి పాప యాదవ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 25/ అక్షరం న్యూస్ :

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏడవ డివిజన్ పరిధిలో అభివృద్ధి ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పద్మశ్రీ హిల్స్, రాధానగర్, కేకే నగర్, తిరుమల గార్డెన్ కాలనీలలో రూ.ఏడు కోట్ల హెచ్ఎండిఏ నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. స్థానికంగా అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. మంచినీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి వ్యవస్థలను పటిష్టం చేసేందుకు శ్రమించామని వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారం తమ ప్రధాన ఏజెండా అని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుందనపల్లిలో ఎన్టీపీసీ సహకారంతో ఓరల్ క్యాన్సర్ ఏ వైద్య పరీక్ష క్యాంపు ప్రారంభించిన ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : కుందనపల్లి గ్రామంలో ఎన్టీపీసీ సహకారంతో సి ఎస్ ఆర్ ద్వారా ఓరల్ క్యాన్సర్ వైద్య పరీక్ష క్యాంపు శనివారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఓరల్ క్యాన్సర్ వైద్య పరీక్ష క్యాంపు ఇక్కడ ఏర్పాటు చేసినందుకు గాను ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.మీకు ముందుగానే ఎన్టీపీసీ సహకారం ఉన్నది కాబట్టి ఇంకా ఇక్కడ సింగరేణి సంస్థ ద్వారా మీకు ఇంకా ఏదైనా సహకారం అవసరం ఉంటే నన్ను కలువండి మీకు నేను అన్ని విధాలుగా సహకరిస్తా అని వారికి తెలియజేసారు.

రామగుండం ప్రాంతంలో ఇది వారికే అనేక ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఇక్కడ సింగరేణి సంస్థ ద్వారా మెడికల్ కాలేజీ నుండి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య భరోసా కలుపిస్తున్నాం ,ప్రభుత్వం నుండి ఈ క్యాంపు కార్యాలయ నిర్వహులకు ఇంకా ఎలాంటి సహకారం కావాలన్న నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటా అని ఎమ్మెల్యే గారు తెలిపారు ఈ నాలుగు పథకాల గురించి రామగుండం నియోజకవర్గంలో పారదర్శకంగా అమలు అవుతాయి అని పేర్కొన్నారు.ఎవ్వరు కూడా ఆధార్యపడవద్దు అని , అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను , ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్న అని తెలియజేసారు,ఈ నాలుగు పథకాలు అమలు లో మీ పెరు లేదు అని ఇంకా ఏదైనా కారణం తో మీరు మీ ధైర్యాన్ని కొలిపోవద్దు అని మీ ఇంటి బిడ్డగా , మీ అన్న గా , మీ తమ్ముడిగా ఈ రాజ్ ఠాగూర్ మీకు మాట ఇస్తున్నాడు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అమలు చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ చందన్ కుమార్ సమంత బి జోయ్ కుమార్ సిక్దర్ సీనియర్ ఆఫీసర్ ఆశిష్ పాండే , డిజిఎం ప్రవీణ్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ సూర్యనారాయణ మరియు డాక్టర్ అలేఖ్య కాంట్రాక్టర్ ఏ బి సి రెడ్డి సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు , కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించా కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి

**చివరి రోజు వరకు ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 25/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ గా తన వంతుగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశానని కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఎక్కడ తగ్గకుండా అభివృద్ధి కార్యక్రమాలకు విలువిచ్చానని గుర్తు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంత దూరమైనా వెళ్లినట్లు వివరించారు. కౌన్సిలర్ గా తనకు నిరంతరం మద్దతు, ప్రోత్సాహం, ఆశీర్వాదాలు అందించినందుకు ప్రజలకు శనివారం ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పరిస్థితిని అధిగమిస్తూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉత్తమంగా పనిచేశానని వివరించారు. చేసిన తప్పుల నుంచి నేర్చుకోవడానికి తన వంతు ప్రయత్నం చేశానని అన్నారు. తన పదవీకాలం చివరి రోజుకు చేరుకున్నా ప్రజలకు నిరంతరం సేవ చేసే దృక్పథంతోనే ఉంటానని వివరించారు. మన ముందు ప్రజలకు ఇదే తరహా సేవలు అందిస్తానని ఆయన వివరించారు.

# రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 25/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సాద్వినియోగం చేసుకోవాలని బిఎల్ఓలు నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్, లతా, వరలక్ష్మి, స్వాతి, స్వర్ణలతలు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఎలక్షన్ కమిషన్ ఆర్డీఓ తహశీల్దార్ మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ప్రాథమిక పాఠశాలలో ఓటర్ల ప్రతిజ్ఞ చేసి సీనియర్ ఓటర్ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాతలు ఓటు హక్కును వినియోగించుకునే గొప్పహక్కును ప్రతి పౌరుడికి కల్పించారని అన్నారు. ఈ ఓటు అనే ఆయుధంతో ఎంతటి వారినైనా ఓడించి మనకు నచ్చిన నాయకుని ఎన్నుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, స్థానిక ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు వేసి దేశ బాధ్యతను నెరవేర్చాలి ఆర్డిఓ వెంకటరెడ్డి




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 25/ అక్షరం న్యూస్ :

ప్రతి ఒక్కరు ఓటు వేసి దేశ బాధ్యతను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకటరెడ్డి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు మనకు ఈ ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. అనంతరం తాసిల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ.. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ రవికుమార్, క్రాంతి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముగియనున్న గండిపేట మండల పరిధిలో మున్సిపాలిటీల కౌన్సిల్ సభ్యుల పదవి కాలం

- ఐదేళ్లపాటు చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్న పలువురు ప్రజా ప్రతినిధులు
- సోమవారం నుంచి అధికారుల చేతుల్లోకి పాలన




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 25/ అక్షరం న్యూస్ : గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల కౌన్సిల్ సభ్యుల పదవీకాలం నేటితో ముగియనుంది. దీంతో తిరిగి అధికారుల పాలన రానుంది. ఐదేళ్లపాటు సేవలు అందించిన ఈ కౌన్సిళ్లల్లో ఇప్పుడు గడువు ముగియడంతో ప్రత్యేక అధికారుల చేతుల్లోకి పాలన అధికారం మారనుంది. ఈ సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులు వారు ఐదేళ్లపాటు చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. గ్రామ పంచాయతీలుగా ఉన్న వ్యవస్థ కాస్త మున్సిపాలిటీలుగా పురోగమించడంతో వాటి అభివృద్ధికి నూతన కౌన్సిళ్లు శ్రమించి పనిచేశాయి. అనుకున్న విధంగానే అభివృద్ధిని దారిలో పెట్టాయి. అయితే ఈ కౌన్సిల్లో ఆదివారంతో ముగియనుండడంతో సోమవారం మున్సిపల్ అధికారుల చేతుల్లోకి పాలన అధికారం కొనసాగనుంది. తిరిగి ఎన్నికలు జరిగి వరకు అధికారుల చేతుల్లోనే పాలన సాగనుంది.

## నవ సమాజ నిర్మాణానికి ఓటే ఆయుధం.. ఆర్ డి ఓ : మన్నే ప్రభాకర్








కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 25/అక్షరంన్యూస్: నవసమాజ నిర్మాణానికి ఓ టే ఆయుధమని ఓటుహక్కుమనందరి బా ధ్యత అనిఎల్లారెడ్డి ఆర్ డి ఓ మన్నే ప్రభాక ర్ అన్నారు శనివారం15వ జాతీయఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో పాఠశాలల జూనియర్ డిగ్రీ కళాశా లలవిద్యార్థులతో కలిసి అధికారులు నిర్వహించిన ర్యాలీని ఆర్డీఓ మన్నే ప్రభాకర్ డీ ఎస్పీ శ్రీనివాసులు తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ అంబేద్కర్ చౌర స్తా నుంచి బస్టాండ్ మీదుగా గాంధీచౌక్ వ రకు కొనసాగిందిఈ సందర్భంగా ఓటరు ని నాదాలతో పట్టణమంతామార్మోగిందిఅనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు త హసీల్దార్ కార్యాలయం వద్ద వృద్ధ ఓటర్లు కొత్తగా ఓటు హక్కును పొందిన వారిని స న్మానించారుఈ సందర్భంగా ఆర్డీఓ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును కలి గి ఉండి ఓటు హక్కును సద్వినియోగం చే సుకొని మంచి నవసమాజాన్ని నిర్మించుకోవాలని సూచించారుఈకార్యక్రమంలో ఎల్లా రెడ్డి ఆర్డీఓ మన్నె ప్రభాకర్ ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి తహసీ ల్దార్ అల్లం మహేందర్ కుమార్ సీఐ రవీం దర్ నాయక్ ఎస్సై బొజ్జ మహేష్ రెవెన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు భా రీ సంఖ్యలో పాల్గొన్నారు

## తహసీల్దార్‌ను బెదిరించిన కేసులో ఒకరి అరెస్టు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )జనవరి 25:

రఘునాథపల్లి తహసీల్దార్ ను బెదిరించిన కేసులో మండల కేంద్రానికి చెందిన శాద శ్రీనివాస్ శనివారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన శాద శ్రీనివాస్ ఒక డిజిటల్ పేపర్ విలేకరిని అని చెప్పుకుంటూ తనకు రూ.50 వేల పేపర్ అడ్వర్టయిమె%శీ%ట్ ఇవ్వాలని, పేదలకు కేటాయించే ఇంటి స్థలంను తనకు కూడా ఇవ్వాలని, నిబంధనలకు విరుద్ధంగా తాను చెప్పిన వారి అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్లు చేయాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నాడు. అధికారులు అతని మాటలను పట్టించుకోక పోవడంతో తన డిజిటల్ పేపర్ లో తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు లంచాలు తీసుకుంటూ లంచగొండులుగా మారారని, ప్రతీ పనికి ఒక రేటు నిర్ణయించి అవినీతి ఆక్రమాలకు పాల్పడుతున్నారని నిరాధారమైన వార్తలు రాయడంతో పాటు వాట్సాప్ గ్రూపులలో ఆ వార్తలను అధికారుల పరువు తీసేటట్లు వైరల్ చేయడాన్ని తట్టుకోలేక డిప్యూటీ తహసీల్దార్ చుంచు శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి జనగామ కోర్టుకు జ్యుడీషియల్ రిమాండ్ కు పంపగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## మద్యం మత్తులో వాహనాలను తోలకండి...

**వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచందర్**

ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 25 (అక్షరంన్యూస్)

వాహనదారులు మద్యం సేవించి మద్యం మత్తులో వాహనాలు నడపద్దని వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ రవిచంద్ర అన్నారు.


వెహికల్ ఇన్స్పెక్టర్ వైరా అడ్డా వద్ద ఆటో డ్రైవర్లకు వాహనదారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు .ఈ సందర్భంగా ట్రైనీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ రవిచంద్రన్ మాట్లాడుతూ వాహనాలను అతివేగంగా నడిపి ప్రమాదాలకు గురి కావద్దని ,మద్యం మత్తులో వాహనాలను నడపవద్దని వాహనాలను నడిపేటప్పుడు మీ కుటుంబ సభ్యులు మీకు గుర్తొచ్చే విధంగా ఉండాలని ఆయన అన్నారు .ఎందుకంటే ప్రమాదం జరిగి




ఏదైనా జరగదని జరిగితే ఆ కుటుంబం ఏ విధంగా ఇబ్బందులు పడుతుందో గమనించాలన్నారు. అదేవిధంగా ప్రతి వాహనదారుడు వాహన ధృవపత్రాలు కలిగి ఉండి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని అతివేగంగా వాహనాలు నడపద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్ కుమార్,రవాణా శాఖ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

## నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు...

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి మండలంలో ఒక గ్రామంలో
- నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం..
- పండగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలి..
- ప్రతి పథకం జాబితాలో అర్హులుమాత్రమే ఉండేలా అప్రమత్తంగా ఉండాలి..
- నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్..



ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.

శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.

ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ,లి ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి...

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ**




ఖమ్మం, స్టాఫ్ రిపోర్టర్ జనవరి 25 (అక్షరంన్యూస్)

ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మనమంతా ప్రతిసారి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609